# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 17, జులై 2023 16 పేజీలు


విజయవాడ కనకదుర్గ అమ్మవారిని

## దర్శించుకున్న కొప్పుల దంపతులు



16లో...



అధికారమే లక్ష్యంగా

# పావులు కదుపుతున్న బీజేపి

రాష్ట్రంలో బీసీలకే పెద్దపీట

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ఒకనాడు దేశంలోనే రెండు పార్లమెంట్ స్థానాలలో విజయం సాధించింది భారతీయ జనతా పార్టీ. ప్రజల మన్నలతోమూడు వందల పైచిలుకు స్థానాలు గెలిచి రెండు సార్లు కేంద్రంలో అధికారం చేజెక్కించుకున్న భారతీయ జనతా పార్టీ, గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో అత్యధిక రాష్ట్రాలలో బీజేపీ పరిపాలన కొనసాగిస్తున్నది. మూడోసారి ప్రధానమంత్రి మోడీ, హోంశాఖ మంత్రి అమిత్‌షాల సారథ్యంలో దక్షణాది రాష్ట్రాలపై బీజేపీ అధికార పగ్గాలు చేపట్టడానికి నజర్ సారించింది.



2 లో..

రైతాంగాన్ని దగా చేసింది

# కాంగ్రెస్ పార్టీ

- 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో కరెంటు, ఎరువులకై రోడ్డెక్కిన రైతులు
- 2014లో తెలంగాణలో సక్రమంగా కరెంటు,సాగునీరు లేదు
- బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక రైతాంగానికి 24 గంటల విద్యుత్
- దేశంలో ఎక్కడైనా వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇచ్చారా..?
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు సమాధానం చెప్పాలి
- రేవంత్‌రెడ్డి ఆర్ఎస్ఎస్ ఏజెంట్
- రాహుల్‌గాంధీకి వడ్లు,ఎడ్లు ఏమి తెలియదు
- కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలి
- రైతు వేదికల వద్ద రైతులతో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా తీర్మానాలు చేయాలి
- ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్

2 లో..



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రైతాంగాన్ని దగా చేస్తూ,5 దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ రైతులను అరిగోసా పెట్టిందని ఏనాడు రైతుల సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ మరోసారి రైతులను ముంచేందుకు రేవంత్‌రెడ్డి మూడు గంటల విద్యుత్ చాలు అనడం సరికాదని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు.



# మట్టి రోడ్లు లేని నగరంగా కరీంనగర్

- ఎన్నికల్లోపు అభివృద్ధి పనులన్నీ పూర్తి చేస్తాం - రూ.157 కోట్ల అభివృద్ధి పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి
- ఆగస్టు చివరి వారంలో మానేరు రివర్ ఫ్రంట్ మొదటి దశ పనులకు శ్రీకారం
- బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

2లో...



వృత్తి పట్ల అంకిత భావమే

# పోలీసు అధికారుల లక్ష్యంగా ఉండాలి

- రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ
- బదిలీపై వెళ్తున్న ఎసిపిలకు, ఆర్ఐలకు ఘనమైన ఆత్మీయ వీడ్కోలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** వృత్తి పట్ల అంకిత భావమే పోలీసు అధికారుల లక్ష్యంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ అన్నారు.

16 లో..

# అధికారమే లక్ష్యంగా.. పావులు కదుపుతున్న బీజేపీ

మొదటి పేజి తురువాయి..

ఇటు రాష్ట్రంలోను, అటు కేంద్రంలోను ఒకే పార్టీకి చెందిన ప్రభుత్వాలు ఉంటే, సంపూర్ణ అభివృద్ధి సాధ్యపడుతుందని, డబుల్ ఇంజన్ సర్కార్ పేరుతో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా అడుగడగున గ్రామ స్థాయి నుండి రాష్ట్ర రాజధాని వరకు పావులు కదుపుతునే ఉంది. రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జి కిషన్‌రెడ్డి, ఎన్నికల క్యాంపెనింగ్ చైర్మన్ ఈటల రాజేందర్, మాజీ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్, ఎమ్మెల్సీ కె లక్ష్మణ్‌ల సారథ్యంలో తెలంగాణలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీని ఎదుర్కోవడానికి రాష్ట్ర బిజెపి ఇంచారి జ సునీల్ బన్సేల్ సారథ్యంలో (ఫోర్ పిల్లర్స్ ఆఫ్ గేమ్) నాలుగు స్థంబాల ఆటను ప్రారంభించి బిజెపి పార్టీ ముందుకు అడుగులు వేస్తున్నది. బిఆర్ఎస్ పార్టీ సారథ్యంలో గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, రాష్ట్ర మ ంత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్సీ కె కవితల సారథ్యంలో మరో నాలుగు స్థంబాల ఆట ప్రజల ముంగిటిలో తమదైన రాజకీయ ఎత్తుగడలతో, ఎత్తుకుపైఎత్తులు వేస్తూ సమకాలిన రాజకీయలను తూర్పారా పడుతూ ఇటు ప్రజాస్వామ్యానికి...?అటు రాచరిక ప్రభుత్వానికి మధ్యన రాజు చెప్పింది.. వేదం అన్న విధంగా పాలన ముందుకు సాగుతున్నది. ఇలాంటి రాజకీయ పరిణామాల మధ్య మూడు శాసనసభ స్థానాలు ఉన్న బిజెపి పార్టీ బలం 2023-24చివరి అంకంలో జరుగనున్న సాధారణ శాసనసభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ 70శాసనసభ స్థానాలను గెలుచుకుని దేశంలో మెరకిల్ సృష్టించి అధికారాన్ని చేపట్టబోతుందని బిజెపి పార్టీ శ్రేణులు బాహటంగా గ్రామాలలో ప్రచారం చేసుకుంటున్నారు. అసలే రాష్ట్రంలో ఉన్న 119 శాసనసభ స్థానాలలో బిజెపికి 119 మంది అభ్యర్థులు లేరని, అధికార బిఆర్ఎస్ పార్టీతో పాటు కాంగ్రెస్, ఇతర రాజకీయ వామపక్షాలు ఎద్దేవ చేస్తున్నాయి. అలాంటప్పుడు 70 స్థానాలు గెలుచుకోవడం ఎలా సాధ్యమని రాజకీయ విశ్లేషకులు అవాక్కవతున్నారు..? రెండు సంవత్సరాల క్రితం భారతీయ జనతా పార్టీ, కెసిఆర్ ప్రభుత్వంపై ఆవినీతి ఆరోపణలు గుప్పిస్తూ అధిగో కాళేశ్వరం ఆవినీతి..? ఇదిగో ఢిల్లీ లిక్కర్ కుంభకోణం..? తండ్రి, బిడ్డలు అరెస్టు అవుతున్నారు అంటూ చేసిన ఆరోపణలు ఈ రోజు వరకు ఎలాంటి కార్యరూపం దాల్చకపోవడంతో నాయనా.. ఇదోగో పులివచ్చే...నాయనా అదిగో పులి వచ్చే.. అన్న చందంగా మారిపోయింది. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో రేపు రానున్న నాలుగు మాసాలలో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో గత 70సంవత్సరాలుగా ఓసి, బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీలకు ఉన్న అసెంబ్లీ పార్లమెంట్ స్థానాల రిజర్వేషన్లను అవపోతన చేసుకుని గ్రామస్థాయి నుండి పావులు కదుపుతూ బలహీన వర్గాలకు (బిసిలకు) అతిపెద్ద పీట వేయబోతున్నట్లు గ్రామాల స్థాయిలో బిజెపి వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 119 శాసనసభ స్థానాలలో 33 జిల్లాల పరిధిలో 39 స్థానాలు రెడ్డిలకు, 9స్థానాలు వెలమలకు, 23స్థానాలు బిసిలకు, 19స్థానాలు ఎస్సిలకు, 12స్థానాలు ఎస్టిలకు, 8స్థానాలు మైనార్టీలకు, 6స్థానాలు కమ్మ కులస్థులకు, 2 స్థానాలు బ్రాహ్మణులకు, ఒక్క స్థానం వైశ్యులకు కేటాయిస్తున్నారు. ఈ నిబంధనలకు బిజెపి ఫుల్‌స్టాప్ పెట్టనున్నట్లు తెలిసింది.రేపు రానున్న ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా బిసిని ప్రకటించి 119 స్థానాలలో 50-60 వరకు అన్ని వర్గాలలో బిసి కులాలలోని యువతకు ఎమ్మెల్యేల టికెట్ 50శాతం పైచిలుకు కేటాయించనున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలో బిసి సామాజిక వర్గాల సంఖ్య అధికంగా ఉండడంతో, బిసిలకు పెద్దపీట వేస్తున్నట్లు విశ్వాసనీయంగా తెలిసింది. ఎదో ఒక కంటికి కనిపించని అంతర్గత శక్తితో బిజెపి పార్టీ రాష్ట్రంలో ముందుకు అడుగులు వేస్తున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. బిజెపి అడుగుజాడల్లో రేపు అధికార బిఆర్ఎస్, కాంగ్రెస్, వామపక్ష రాజకీయ పార్టీలు బిసిలలో యువతకు రిజర్వేషన్లలో పెద్దపీట వేయకతప్పదని బాహటంగా చెబుతున్నారు. ఎదిఏమైనప్పటికి ఎన్నికలకు రెండు, మూడు మాసాల ముందు రాష్ట్రంలో రాజకీయ ఉప్పెనలు, తుఫాన్ ముందు ప్రశాంతతలాగా కనిపించబోతున్నాయి. రాజకీయ పరిణామాలు విశ్లేషకులకు అంతుచిక్కని రీతిలో ప్రజల ముంగిట్లో నిలువనున్నాయి.

# మట్టి రోడ్లు లేని నగరంగా కరీంనగర్

మొదటి పేజి తురువాయి..



**కరీంనగర్ ప్రభాతవార్త:** మట్టి రోడ్డు లేని నగరంగా కరీంనగర్ కార్పోరేషన్‌ను తీర్చిదిద్దుతామని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఆదివారం మంత్రి మీసేవ కార్యాలయంలో నగర మేయర్ వై.సునీల్‌రావుతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. ప్రజలు అబ్బురపడే విధంగా నగరంలో అభివృద్ధి కొనసాగుతుందని, ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయం చేస్తామని, మిగతా సమయంలో తమ ధ్యాస అంత అభివృద్ధిపైనే అని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం నగర అభివృద్ధి కోసం పాటుపడుతున్నామని మంత్రి అన్నారు. ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారని వెల్లడించారు. నగర అభివృద్ధికి ప్రజలు సహకరించాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో రానున్న రోజుల్లో మట్టి రోడ్డు లేని కరీంనగర్ కార్పొరేషన్‌ను తీర్చిదిద్దుతామని వెల్లడించారు. కరీంనగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, కార్పొరేషన్ పరిధిలో ముఖ్యమంత్రి హామీ నిధులు 132 కోట్లు, కరీంనగర్ రూరల్‌లో 25 కోట్ల పనులకు టెండర్లు పిలిచామని, ఆగస్టు 15 నుండబి పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. పార్టీలకతీతంగా నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్‌లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, శివారు కాలనీల్లోని లింకు రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. నగరంలో ఇప్పటికే ప్రధాన చౌరస్తాలలో ఐలాండ్‌లు నిర్మించామని, మిగిలి ఉన్న ఐలాండ్ నిర్మాణ పనులు త్వరగానే పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పున్నమి అనిల్ గౌడ్, బారాసా నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్, భూమా గౌడ్, ఐలేందర్ యాదవ్, యూత్ అధ్యక్షులు కుల్దీప్ వర్మ, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల కోసం సమాజాన్ని తాకట్టు పెట్టవద్దు

## యూనిఫాం సివిల్ కోడ్‌తో అన్నివర్గాలకు సమన్యాయం

## బిహార్ హైకోర్టు మాజీ ఛీఫ్ జస్టీస్ నరసింహారెడ్డి



**వరంగల్ జూలై16 ప్రభాతవార్త:** రాజకీయ స్వలాభాల కోసం సమాజిన్ని పావుగా వాడుకోవద్దని బిహార్ హైకోర్టు మాజీ ఛీఫ్ జస్టీస్ నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం పనికంటి దామోదర్ రెడ్డి, కుసుమ సతీష్ బాబు అధ్యక్షతన వరంగల్ తూర్పులోని వరంగల్ ఉర్సు గుట్ట సమీపంలో ఏర్పాటు చేసిన యూనిఫాం సివిల్ కోడ్‌పై మేధావుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా బిహార్ హైకోర్టు మాజీ ఛీఫ్ జస్టీస్ నరసింహారెడ్డి, సీనియర్ అడ్వకేట్ ఎస్ రామచంద్రా రావు, అడ్వకేట్ శ్రీమతి నిహారిక రెడ్డి పాల్గొని ప్రసంగించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 ప్రకారం దేశ పౌరులు అందరికీ ఒకే విధమైన సివిల్ కోడ్‌ను పొందేందుకు భారత జనతా పార్టీ 2019 ఎన్నికల మెనిఫేస్టోలో పొందుపరిచిన హామీని నెరవేర్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. దేశం మొత్తం ఒకే చట్టం ఉంటే ఒక మతానికి అన్యాయం జరుగుతుందని విషప్రచారం చేస్తున్నారని ఆర్టికల్ 15 ప్రకారం అందరికి సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే 45 లక్షల మంది యూనిఫాం సివిల్ కోడ్‌కు మద్దతు తెలిపారని అన్నారు. వివాహం విడాకులు వారసత్వం వంటి వ్యక్తిగత చట్టాలతో కలిపి యుసిసి గుర్తించ బడిందని ప్రస్తుత వ్యవస్తలో వివిద మతాలు వ్యక్తిగత చట్టాల ద్వారా మినహాయింపులతో కట్టుబడి ఉన్నాయని యుసిసి అమలు చేస్తే అసమానతలు తొలగిపోతాయని తెలిపారు. యుసిసిన మతపరమైన కోణంలో చూడకూడదని రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదేశిక సూత్రాలు అమలు చేయదగినవి కానప్పటికి డిపిఎస్పిల కింద జాబిత చేయబడిన అనేక నింభందనలు గత 75 సంవత్సరాల నుండి చట్టాలుగా రూపొందించ బడ్డాయని వేధావులు విజ్ఞతతో సమాజానికి అర్ధమయ్యేలా తెలియ చేయాలని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బిజెపి నాయకులు, అడ్వకేట్లు, టీచర్లు వివిధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని దగా చేసింది కాంగ్రెస్ పార్టీ

మొదటి పేజి తురువాయి..



ఆదివారం ఎమ్మెల్సీ ఎల్.రమణ తండ్రి దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరైన మంత్రి కెటిఆర్ అనంతరం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ నివాసంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ మూడు పంటలు కావాలా మూడు గంటల కరెంటు కావాలా అని మంత్రి కెటిఆర్ అన్నారు.టిపిసిసి రేవంత్‌రెడ్డి మాటలే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అని ప్రశ్నించారు.ఐదు దశాబ్దాలు కాంగ్రెస్ పార్టీ రైతులను రాచి రంపాన పెట్టిందని,రాహుల్‌గాంధీకి ఎడ్లు,వడ్లు తెలువదని,పబ్బులు క్లబ్‌లే తెలుసని,రాహుల్‌గాంధీ లీడర్ కాదు,రీడర్ అని అన్నారు.80 వేల కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు సమాధానం చెప్పాలన్నారు.రానున్న పదిరోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు క్షమాపణ చెప్పేలా తీర్మానాలు చేస్తామన్నారు.టిఆర్ఎస్ విధానం మూడు పంటలని,కాంగ్రెస్ పార్టీ విధానం మూడు గంటల కరెంటని ఏద్దేవా చేశారు.ఉచిత కరెంటుపై ప్రజా క్షేత్రంలో చర్చకు సిద్ధమని,ఐదు దశాబ్దాల కాంగ్రెస్ పాలన,9 ఏండ్ల సిఎం కెసిఆర్ పాలనపై చర్చించుకుందామన్నారు.ఎస్సారెస్పీ నుండి నీరు రాకపోయినా కాళేశ్వరం ప్రాజెక్టు నుండి అనేక పంపౌజులు నిర్మించాలని వాటితోనే భూగర్భ జలాలు పెరిగి వ్యవసయానికి నీరు అందుతుందన్నారు.2014 ముందు రైతులకు వ్యవసాయాన్నికి విద్యుత్ లేక సమయానికి ఎరువులు లేక విత్తనాలు లేక రోడ్లు ఎక్కి దర్నాలు చేశారని 2014 తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఎరువులు,విత్తనాలు సకాలంలో అందజేస్తూ రైతాంగాన్ని ఆదుకుంటున్నామన్నారు.భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉచిత విద్యుత్తుతో పాటు 24 గంటల వ్యవసాయానికి విద్యుత్ అందజేశారు.తెలుపాలన్నారు రేవంత్‌రెడ్డి ఆర్ఎస్ఎస్ ఎజెంట్ అని తెలంగాణలో చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ పార్టీ రెండు ఒకటేనా అని పేర్కొన్నారు.సిఎం కెసిఆర్ పరిపాలనలో గ్రామాల అభివృద్ధితో పాటు రైతాంగ సంక్షేమం మహిళల సంక్షేమం ఎంతో కృషి చేస్తున్నామని రేవంత్‌రెడ్డి చెప్పే మాటలు ఎవరు వినే పరిస్థితిలో లేదని పేర్కొన్నారు.టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రతిగ్రామంలో రైతు వేదికల వద్దరైతులతో కలిసి కాంగ్రెస్ వ్యతిరేకంగా తీర్మాణాలు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు కల్వకుంట్ల సంజయ్‌రాజు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించాలి

## కరాటే విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసిన రాజనాల

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని చౌరస్తా కొండూరు వారి వీది నందు కిక్ బాక్సింగ్ బెల్డ్ గ్రేడింగ్ సాధించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేసిన వారికి అభినందనలు తెలిపిన మాజీ శాప్ డైరెక్టర్ అండ్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ ఎండి యాకుబ్‌పాషా, ఎండి. యాసిన్, ఎండి. రియాజ్‌తో పాటు ప్రశంస పత్రాలు సాధించిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి

### -బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్రి అనిల్‌కుమార్

మోత్కూరు ప్రభాతవార్త:



రేవంత్‌రెడ్డి మతిభ్రమించినట్లుగా మాట్లాడుతూ

పిచ్చాసుపత్రి నుండి పారిపోయినవాడిగా ప్రవర్తిస్తున్నాడని, ముఖ్యమంత్రిపైన, మంత్రుల పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ నోటికి వచ్చినట్టుగా మాట్లాడితే సహించేది లేదని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరి అనిల్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ప్రజల కోసం పనిచేస్తున్న అని చెప్పుకున్న నువ్వు తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ ఉన్నావ్, తెలంగాణ ఉద్యమంలో నీ పాత్ర ఏంటి, ఆంధ్ర బాబు చంద్రబాబు తొత్తుగా ఉన్నావ్, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నావ్, ప్రజల కోసం ఎప్పుడు కూడా పోరాడలేదు, అంతేకాకుండా తెలంగాణ రైతులకు మూడు గంటల కరెంటు, ఎనిమిది గంటల కరెంట్ సరిపోతుందని మాట్లాడిన నీవు, ఇప్పుడు రైతులు వ్యతిరేకమయ్యేసరికి మళ్ళీ 24 గంటలు అని చెప్పేసి మాట్లాడుతున్నావ్, అవే మాటలను మంత్రులు చెబుతున్న సందర్భంలో నోటికి వచ్చినట్టుగా మాట్లాడుతున్నటువంటి నీవు ప్రజల మధ్యలో తిరగడానికి అనార్హుడివి. నువ్వు ఎర్రగడ్డలో ఉంటే చాలా మంచిది. లేకపోతే ఇట్టనే మాట్లాడుకుంటా తిరుగుతే తెలంగాణ ప్రజలు, తెలంగాణ రైతాంగం తరిమి తరిమి కొడతది బిడ్డ తస్మాత్ జాగ్రత్త, సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరి అనిల్‌కుమార్. ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ అధ్యక్షుడు బోడ శీను, కూచంపల్లి నరసయ్య, మండల సోమయ్య, చోలెట్టి నరేష్, మన్నె రాజు, గోరంట్ల సాయిచంద్, గుంటి మచ్చగిరి పాల్గొన్నారు.

## పురపాలకానికి గ్రామపంచాయతీ స్థలం కేటాయించడం తగదు

భూధాన్ పోచంపల్లి ప్రభాతవార్త:




పురపాలక అవసరాల కోసం మండల పరిధిలోని జలాల పూర్ గ్రామపంచాయతీ భూమిని స్వాధీనం చేసుకోవడం తగదని గ్రామసర్పంచ్ పర్న రజిత మల్లారెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి జలాలపుర్ గ్రామంలో ఆదివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామంలోని సర్వే నెంబర్ 80లో గల భూమిని గ్రామ రైతుల ఎన్నో ఏళ్లుగా కబ్జాలో ఉండి సేద్యం చేసుకుంటూ ఉన్నారని ఆమె తెలిపారు. అలాంటి రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దనే ఉదేద్యంతోనే గ్రామంలోని వెంచర్లలో ఉన్న పది శాతం భూమిని గ్రామ అవసరాల కోసం వాడుకుంటున్నామని, అందులో కస్తూరిబా పాఠశాల, రైతు వేదికలను నిర్మాణం చేసి వినియోగించామని ఆమె తెలిపారు. పురపాలక అవసరాల కోసం జలాల్పురం గ్రామ పరిధిలో ఉన్న 80 నెంబర్ సర్వేలో ఉన్న భూమిని పురపాలక అవసరాల కోసం వినియోగించుకుంటామని, కేటాయిస్తామని అనడం సబబు కాదని ఆమె తెలిపారు. పురపాలకంలో ఎన్నో వెంచర్లు రూపొందిన అందులోని 10 శాతం భూమి ఆక్రమణ గురవుతన్న పట్టించుకోకుండా గ్రామపంచాయతీ పరిధిలో భూమిపై ప్రజా అవసరాల కోసం కేటాయిస్తామనడం సరికాదని ఆమె తెలిపారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని, లేనిపక్షంలో గ్రామరైతులు, ప్రజలతో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తానని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బైరుబాలరాజు, కొయ్యడ శీను, గుండ్ల భాస్కర్, పాలకురల్ల కుమార్, భరత్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపిన దైద రవీందర్

చిట్యాల, జూలై 16 ప్రభాతవార్త

సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీ కార్మికులు గత 11 రోజులుగా చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ సంఘీభావం తెలిపారు. ఆదివారం సమ్మె శిబిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ సిబ్బందికి వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయితీ సహాయ కార్యదరు ్శలుగా నియమించాలని కోరుతూ జూలై 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సమ్మె శిబిరం వద్ద కాంగ్రెస్ పార్టీ తరపున సంఘీభావం తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కందాటి రమేష్‌రెడ్డి, పాల శివ, జంపాల వెంకన్న, బొడ శ్రీను, జిట్ట స్వామి, వనిపాకల మాజీ సర్పంచ్‌లు ఏళ్ల వెంకటరెడ్డి, కట్టంగూరు మల్లేష్, జలపాల నరేష్‌తో పాటు గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా సమన్వయంతో పనిచేద్దాం

భూధాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

భూదాన్ పోచంపల్లిలోని మున్సిపల్ పరిధిలో పదవ 11వ, 12వ మున్సిపల్ పరిధి కాంగ్రెస్ పార్టీ వార్డు సమావేశాలు కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు భారత లవకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం పాల్గొని మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో కుంభ అనిల్‌కుమార్ రెడ్డి గెలుపు కొరు ప్రయత్నం చేయాల్సిందిగా కాంగ్రెస్ శ్రేణులకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పిలుపునిచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా గతంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలని క్లుప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు వివరించారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా అందరూ పని చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. భూదాన్ పోచంపల్లి విషయానికి వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసిందని, ఈ బీఆర్ఎస్ పార్టీ కేవలం రోడ్డు తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకుపోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్ప తెలంగాణ ప్రజలకు పూర్తి న్యాయం జరగదని, అందుకు ప్రతి ఒక్కరు కంకణం బద్ధులై కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు మరి నర్సింహారెడ్డి, ఆర్‌జీపీఆర్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ గునిగంటి రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు భోగభానుమతి, విష్ణు, మోట రజిత, రాజు, మహిళా అధ్యక్షురాలు మెరుగు శశికళ, కడివేరు వెంకటేశం, వేముల పాండు, సూరపెల్లి రాము, గునిగంటి వెంకటేశం, చేరాల సుధీర్, బిజీలి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

బొమ్మలరామారం ప్రభాతవార్త:

దగాపడ్డ కాంగ్రెస్ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, అలాగే నాయకుడిగా కాదు నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని ఫకీర్ గూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి ఉపసర్పంచ్ బొబ్బల అంజిరెడ్డి, వార్డు సభ్యులు పల్లపు సుజాత దేవేందర్, జోగు లక్ష్మీ హరినాథ్, శివరాత్రి లక్ష్మమ్మ మల్లయ్య, పైళ్ల గోపాల్‌రెడ్డి, బిఎన్ఆర్ యువసేన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి ప్రజలు చేరుతున్నారన్నారు. ఆలేరు నియోజకవర్గం నుండి మార్పు మొదలైందన్నారు. ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి నిర్లక్ష్యానికి నిదర్శనమే బొమ్మలరామారం మండలంలోని రోడ్లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. రైతులకు ఉచిత కరెంటు, పెన్షన్ల పథకం, రైతు రుణమాఫీ వంటి పథకాలు పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. 10 ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. పేద ప్రజల సమస్యలు పట్టించుకోకుండా పైపై మెరుగులు చూపించి మేమే అభివృద్ధి చేశామనడం బిఆర్ఎస్ పార్టీకి సిగ్గుచేటు అన్నారు. రైతు రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని చెప్పి బ్యాంకర్లు రైతులను ఇబ్బందులు పెడుతున్న పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, నాయకులు జంగారెడ్డి, బండ వెంకటేశం, మేడబోయిన మల్లేశం, జగ్గర్ల వెంకటేష్, తాల్ల మహేష్, బొబ్బల నర్సిరెడ్డి, జగ్గర్ల మునిందర్, కొలిపాక మురళి, పల్లపు రవి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## ధర్మపురిలో చోరీ

### -నగలు నగదు అపహరణ

ధర్మపురి,ప్రభాతవార్త :



తాళం వేసిన ఇంట్లో కొందరు దుండగులు చోరీకి పాల్పడి నగలు,నగదు ఎత్తుకెళ్లిన సంఘటన ధర్మపురి మండల కేంద్రంలో చోటు చేసుకోగా ఆదివారం బాధిత కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.వివరాలు ఇలా ఉన్నాయి.ధర్మపురి మండల కేంద్రానికి చెందిన శీలం రాజేష్ కొన్ని నెలల క్రితం మరణించగా మృతుడి భార్య పద్మ తమ పిల్లలతో కలిసి నివాసముంటుంది.పద్మ తల్లిదండ్రులు ధర్మపురిలోని మరో వీధిలో నివాసముంటుండగా నాలుగు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి పిల్లలతో కలిసి తమ తల్లిదండ్రుల ఇంటికి వెళ్లింది.ఇంటికి తాళం ఉన్న విషయాన్ని గమనించిన దుండగులు ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న 1 తులం బంగారం,6 తులాల వెండి ఆభరణాలు,కొంత నగదును ఎత్తుకెళ్లారు.ఆదివారం ఉదయం పద్మ తన ఇంటికి వెళ్లి చూడగా చోరీ జరిగిన విషయం తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఇట్టి చోరీ శనివారం మధ్యాహ్నం నుండి ఆదివారం ఉదయం మద్యలో జరిగినట్టు పద్మ అనుమానం వ్యక్తం చేసింది.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.ఇదిలా ఉండగా ధర్మపురిలో వరుస దొంగతనాలు జరుగుతుండటంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు.దుండగులు తాళం వేసి ఉన్న ఇండ్లను గమనిస్తూ చోరీకి పాల్పడుతున్నారు.స్థానికులు తమ ఇండ్లకు తాళం వేసి ఎటైనా ఊరికి వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఆలేరు

## మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యం: చైర్మన్

ఆలేరు, జూలై 16, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. ఆదివారం రోజున స్థానిక పట్టణ కేంద్రంలో ఆలేరు వివేకానంద స్తూపం నుండి మంతపురి రోడ్డు వరకు 66 లక్షల ఆర్ అండ్ బి నిదులతో బోటు రోడ్డు ప్రారంబ పనులు పరిశీలన చేశారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హాయంలో ఆలేరు నియోజకవర్గం ఎంతో అబివృద్ధి చెందిందని కొనియాడారు. ఇటీవల బీజేపీ జిల్లా అదృక్షులు శ్యాంసుందర్ చేసిన వ్యాఖ్యలను చిన్న కందుకూరు నుండి మర్రిగూడ వరకు బీటీ రోడ్డు గురించి మాట్లాడడం సిగ్గుచేటు అని ప్రైవేట్ వెంచర్లకు కొమ్ముకాస్తున్నారని వాపోయారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కడతారని, ఎమ్మెల్యే సునీత మహేందర్‌రెడ్డి, హ్యాట్రిక్ ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అద్యక్షులు మొరిగాడి వెంకటేస్, కౌన్సిలర్ బేతి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## యాదయ్య మృతికి జితేందర్‌రెడ్డి నివాళి

చిట్యాల రూరల్, జూలై 16 ప్రభాతవార్త

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఉయ్యాల యాదయ్య(52) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మదర్ డెయిరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి ఆదివారం ఆ గ్రామంలోని యాదయ్య నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## టిడబ్ల్యూజేఎఫ్ మానకొండూర్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మానకొండూర్ మండల మోదుంపల్లి గణేష్(నవతెలంగాణ)ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. మండల కేంద్రంలోని ఓహోటల్లో మానకొండూర్ నియోజకవర్గం టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యదర్శిగా దామర సతీష్(సూర్య), ఉపాధ్యక్షుడిగా బొమ్మిడి విజయ్‌కుమార్(మనం), కోశాధికారిగా ఓరుగంటి సంపత్(నవతెలంగాణ), సంయుక్త కార్యదర్శింగా బూర్ల వెంకటేష్(ప్రజాసాక్షి), కార్యవర్గ సభ్యులుగా కొరిమి సంతోష్, ఎల్కపల్లి సుధీర్, జంగ కొమురయ్య, బోడ వినోద్, గొట్టే అర్జున్, పి.సంపత్‌రెడ్డి, కన్నీబోయిన రఘుకుమార్, కొంపెల్లి శాంతికుమార్, ఆంజనేయులును ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, కొమ్మెర తిరుపతిరెడ్డి, బండోజు శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరుణాకర్‌రావు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌నగర్ గ్రామ యూత్ నూతనకమిటీ ఎన్నిక

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలో నూతనంగా యువకెరటాలు యూత్‌క్లబ్ నూతనకమిటీ ఎన్నికైనట్లు ఆదివారం తెలిపారు. యువకెరటాలు యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వంగల అజయ్, గౌరవ అధ్యక్షుడిగా రేషవేని తిరుపతి, వడ్లకొండ రాజేష్, ఉపాధ్యక్షుడు పొలగాని ప్రశాంత్, తాట్లెంక సతీష్, కోశాధికారి పొలవేని అనిల్, కార్యదర్శి కాల్వ మధూకర్, కార్యవర్గ సభ్యులు గోనే సతీష్, బొజ్జ రాజు, వంగల అనిల్, అనవేని సుమన్, కాల్వ అజయ్ ఎన్నికైనట్లు తెలిపారు.

## రైతు భీమా, రైతుబంధులకు దరఖాస్తులు చేసుకోవాలి

### -మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారిణి స్టేఫీగ్రాఫ్

మిర్యాలగూడ రూరల్, జూలై 16 ప్రభాతవార్త



ఈనెల 10 నుండి అగస్టు 5వ తారీఖు లోపు ప్రభుత్వం అందించే రైతు భీమా, రైతు బంధు పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని మిర్యాల గూడ మండల వ్యవసాయా ధికారిణి స్టేఫీగ్రాఫ్ తెలిపారు. జూన్ 18వ తారీఖు లోపు నూతనంగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన 18 ఏళ్ల నుండి 59 సంవత్సరాల లోపు వయసున్న ప్రతి రైతు తమ పట్టాదారు పాస్ పుస్తకం, అదార్‌ కార్డు, నామిని అదార్‌కార్డు జీరాక్స్ పత్రాలతో అందుబాటులో ఉన్న వ్యవసాయ విస్తరణాధికారి లేదా మండల వ్యవసాయాధికారి కార్యాల యానికి రైతులే స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అమె వెంట ఎఇఓలు అజ్మీరా సైదులు, షఫీ, స్వప్నరెడ్డి, రమేష్, హిమబందులున్నారు.

## కొనసాగుతున్న నిరవధిక సమ్మె

కోరుట్ల, ప్రభాతవార్త




మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవవేతనం రూ. 3వేల బకాయిలతో సహా, పెండింగ్ బిల్లులు చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమను గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి కేసీఆర్ పెంచిన గౌరవవేతనం రూ.3వేలు అందించాలని, గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లులను అందించాలన్నారు. గత ఆరు రోజుల నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే మిగితా డిమాండ్ల సాధన కోసం ఉద్యమించాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు సుతారి రాములు సమ్మె శిబిరంలో కార్మికులను కోరారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల 17న ఎమె ్మల్యే భవనం, వారి ఇండ్లలో ఎమె ్మల్యేను కలిసి వినతిపత్రం అందించాలన్నారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ నెల నుండే పెరిగిన వేతనం ఇస్తామని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు, గౌరవ వేతనం గురించి మాట్లాకపోవడం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎండి.ఉస్మాన్, సరస్వతీ, పర్వతాల సులోచన, కొంక భాగ్య, మునుగూరి హన్మంతు, చిలువేరి దశరథం, ఎండి.రజియా, గంగు, లక్ష్మీనర్సు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల బైక్ ర్యాలీ

పెన్‌పహాడ్, జూలై 16 ప్రభాతవార్త



గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె 11వ రోజు కొసాగింది. ఆదివారం మండల పరిధిలోని అన్నారం, నారాయణగూడెం, నాగులపాడు, దోసపహాడ్, అనాజిపురం, అనంతారం, పెన్‌పహాడ్ గ్రామాల్లో కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత ్సరాలు పూర్తి అయినా ఏ ఒక్క కార్మికుడిని కూడా రెగ్యులర్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ప్రమాద భీమా రూ. 10 లక్షలు ఇవ్వాలన్నారు. జీవో 51 రద్దు చేసి జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే వారి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించి వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి నర్స య్య, రణపంగ శ్రీనివాస్, సతీష్, విజయ్, లింగయ్య, సైదులు, సత్యం, ఎల్లమ్మ, వీరసా ్వమి, జాను, ఎల్లమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మారమ్మ తల్లిని దర్శించుకున్న పైళ్ల శేఖర్‌రేడ్డి

భువనగిరి ప్రభాతవార్త:

అనంతారం గ్రామంలో మరమ్మతల్లి బోనాల పండుగ సందర్భంగా భువనగిరి ని యోజకవర్గ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి మారమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ చిందం మల్లి కార్జున్, ఎంపీటీసీ సామల వెంకటేష్, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగం పాండు, ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్, ర్యాకెళ్ళ శ్రీనివాస్, సందెల సుధాకర్, హరిబాబు, సోమయ్య, బొట్టు మల్లేశం, చిందం గుమ్ముల మధు, గుమ్ములా ప్రవీణ్, వినయ్ తదితర గ్రామ సభ్యులు పాల్గొన్నారు.




## మంత్రిని కలిసిన సంజయ్‌కుమార్

కోరుట్ల, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమానికి పురపాలక సంఘు, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ కోరుట్ల నుండి వెళ్తుండగా స్థానిక ఎమె ్మల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చాడు. కాగా ఆయనను కోరుట్ల ఎమె ్మల్యే తనయుడు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్‌లు కలిసి ఘనంగా సన్మానించారు. వీరితో పాటూ పలువురు స్థానిక నాయకులు మంత్రిని కలిసి సెల్ఫీలు దిగారు.

## రివర్స్ మార్టిగేజ్ సీనియర్ సిటీజన్లకు వరం

కోరుట్ల, ప్రభాతవార్త



సీనియర్ సిటీ జన్లకు పోషణ, ఆర్థి కావ న రాల కోసం రివర్స్ మార్టిగేజ్ ఒక వరం లాంటిదని తెలం గాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగి త్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు. పట్టణంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ ఆద్వర్యంలో సీనియర్ సిటీజన్ ్స అసోసియేషన్ సమావేశ మందిరంలో రివర్స్ మార్టిగేజ్ అనే వయోవృద్ధుల పోషణ కోసం బ్యాంక్ నుండి అప్పు పొందే విషయంలో అవగాహన సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషణ రక్షణ సంక్షేమ చట్టం 2007నియమావళి 2011 మేరకు తల్లిదండ్రులను పట్టించుకోకుండా, సంరక్షించకుండా ఉంటున్న పిల్లలపై ఆ వృద్ధ తల్లిదండ్రుల సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారికి ఫిర్యాదు చేస్తే ఆ తల్లి దండ్రుల పేరిట ఉన్న ఆస్తిని, బ్యాంక్‌లో రివర్స్ మార్టిగేజ్ చేయించి ప్రయోజనాలు పొందేలా చేస్తారన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పబ్బ శివానందం, గంటేడి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు సైపొద్దీన్, కోశాధికారి లక్ష్మీనారాయణ, మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ గ్రామాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంక్షేమ సంఘ అధ్యక్షునిగా వెంకటనర్సయ్య

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని కాల్వగడ్డ ప్రాంతంలోని మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఎన్నికలు గౌరవాధ్యక్షుడు బండారి రాజేశ్వర్ ఆధ్వర్యంలో జరిగినట్లు ఎన్నికల అధికారులు కుడేల రాజేంద్ర ప్రసాద్, గుర్రాల హరికృష్ణలు తెలిపారు. సంఘ భవనంలో అధ్యక్ష పదవి కోసం ముగ్గురు పోటీ పడగా వారిలో గుర్రాల వెంకటనర్స య్య అధ్యక్షునిగా గెలుపొందగా, ప్రధాన కార్యదర్శిగా గుర్రాల రాములు, కోశాధికారిగా చింతకింది వెంకటేశ్వర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికల దృవపత్రాలను ఎన్నికల అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సాగ వెంకటి, గోపు గంగాధర్, సుతారి అశోక్‌లతో పాటూ పలువురు పాల్గొన్నారు.

# వార్డుల సందర్శనతో సమస్యలు తెలుస్తాయి

**-సమస్యల పరిష్కారానికి మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమం**
**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



సమస్యల పరిష్కారానికే మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు.ఆదివారం జగిత్యాల పట్టణంలోని 31,13వ వార్డుల్లో మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డా.సంజయ్ వార్డుల్లో పర్యటించారు.ఈ సందర్భంగా వార్డులో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ జెండాను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వార్డుల ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జెండా మహేళా వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నా యని,గత పాలకుల నిర్లక్ష్యంతో జగిత్యాల పట్టణం అస్తవ్యస్తంగా తయారైందని, పట్టణంలోని అన్నివార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని,అన్ని వార్డుల్లో అభివృద్ధికి పనులకు విధులు కేటాయి స్తున్నామన్నారు.రాష్ట్రంలో గురుకులాల ఏర్పాటుతో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతులను కల్పిస్తున్నామని,జిల్లా కేంద్రంల్లో మెడికల్ కాలేజిల ఏర్పాటు చేసి ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించేందుకు సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యం సేవలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని, ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటారని, నాణ్యమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మైనార్టీల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థిపై లక్షకు పైగా ఏడాదికి ఖర్చు చేస్తుందని,ఆడబిడ్డల పెళ్లిళ్లకు షాదీముబారక్ పథకంలో అండగా ఉంటున్నామని,మసీద్‌లో పనిచేసి ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం అందిస్తున్నామని, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లో మైనార్టీల విద్యార్థులకు విదేశాల్లో చదువుకునేందుకు అండగా నిలుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,కో ఆప్షన్ సభ్యులు రియాజ్ మామ,సీనియర్ నాయకులు అమీన్ ఉల్ హాసన్,నాయకులు రిజ్వాన్, కమల్,ఖాజా సుల్తానోద్దీన్ అహ్మద్, ఏత్తేమాద్,సాదిక్,షజ్జ్ ఫెరోజ్ ఖుతుబ్,జోహెబ్ వార్డు యువకులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

## విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న కొప్పుల దంపతులు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



విజయవాడ కనకదుర్గ అమ్మవారిని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీసమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది.వేదపండితులు పూర్ణకుంభంతో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కి స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు కనుకదుర్గ ఫోటోను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని,ఆ అమ్మవారి దీవెనలు మనందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## మంత్రి కెటిఆర్‌కు పూలమొక్క అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాలకు విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌కు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,రాధిక దంపతులు.వారి స్వగృహంలో మొక్కను అందజేసి స్వాగతం పలికారు.

## బోనాలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 4వ వార్డులో చెరువు కట్ట వద్ద వరాల పోచమ్మ బోనాలు,వాంజరి సంఘం ఆధ్వర్యంలో అచ్చు బండ పోచమ్మ బోనాలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్,సీనియర్ నాయకులు దావ సురేష్,కౌన్సిలర్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని తన వాహనంలో ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాష్ట్ర మంత్రి కెటిఆర్ జగిత్యాల పర్యటనను ముగించుకొని హైదరాబాద్ తిరిగి వెళ్తుండగా చేగుంట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని తన వాహనంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దవాఖానకు తరలించి చికిత్స అందించారు.

## పార్టీ పటిష్టతకు అందరూ కృషి చేయాలి

మిర్యాలగూడ క్రైం, జూలై 16 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ పటిష్టత, విజయం కొరకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. అదివారం స్థానిక ఫంక్షన్‌హాల్లో పట్ణణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన మిర్యాలగూడ నియోజకవర్గ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యకార్యకర్తల అత్మీయ ఐక్యవేదిక సమావేశంలో అయన మాట్లాడుతూ కానుక ఎమ్మెల్యే భాస్కర్‌రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా, ప్రలోభాల గురి కాకుండా ఇబ్బందులనదిగమించి ఈ ఒక్క నాయకుడు కార్యకర్త పార్టీ మారకుండా నికార్సైన అయన సీనియర్లను గౌరవించే కార్యకర్తలే పార్టీలో ఉన్నారని, వారి సహకారంతో పార్టీ విజయం సాధిస్తుందన్నారు. కెసిఅర్ ప్రభుత్వం చెప్పే మాయ మాటలను నమ్మకుండా, హామీ అమలులో విఫలమైన ప్రభుత్వ విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలన్నారు. ఇక్కడ ప్రజల అకాంక్షల మేరకు తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ కానుకగా ప్రతి గడపకు గోడ గడియారాలు పంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే అవశ్యకతను నివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి ఎంపిపి పుట్టల సునీతకృపయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, పాదిల శ్రీనివాస్, ఎంపిటిసి ఇజ్రాయిల్, నాయకులు ఎల్లారెడ్డి, సారెడ్డి శంకర్‌రెడ్డి, పాతూరి ప్రసాద్, మహబూబ్‌అలీ, అబ్దుల్లా, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, సర్పంచులు, ఎంపిటిసిలు,, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, మాజీ కౌన్సిలర్లు, రైతులు, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎల్.రమణను పరామర్శించిన మంత్రి కెటిఆర్,ప్రజాప్రతినిధులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఇటీవల అనారోగ్యంతో మరణించిన కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ తండ్రి ఎల్ గంగారాం(ఎల్ జిరాం) ఆదివారం సంస్మరణ సభలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పురపాలక శాఖ మంత్రి కెటిఆర్,ఎమ్మెల్యేలు సంజయ్‌కుమార్, సుంకె రవిశంకర్,దాసరి మనోహర్‌రెడ్డి,రాజేశంగౌడ్, జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంతసురేష్,గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,జెడ్పిటిసిలు ఎంపిపిలు సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, కౌన్సిలర్స్‌లు,నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర సంఘం అధ్వర్యంలో యాదగిరికి ఘన సన్మానం

మిర్యాలగూడ రూరల్, జూలై 16 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం అవంతీపురం వ్యవసాయ మార్కెట్‌కమిటి నూతన డైరెక్టర్‌గా ఎన్నికైన సలికంటి యాదగిరిని కుమ్మర సంఘం అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు నిమ్మనగోటి కృష్ణయ్య, కోశాధికారి చిట్టిమల్ల దశరథ, ఎలిజాల వెంకన్న, మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి అధ్యక్షులు మల్లికంటి సైదయ్య, నీలకంఠం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**-అనివార్యకారణాలతో పార్టీని వీడిన వారు తిరిగి పార్టీలో చేరాలి**

**-తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అనివార్యకారణాలతో పార్టీని వీడిన వారు తిరిగి పార్టీలో చేరాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో గతంలో చిన్న చిన్న సమస్యలతో ఇబ్బంది పడి భావోద్వేగాలతో పార్టీకి దూరంగా ఉన్నవారు సిద్ధాంత భావాలున్న నేతలు తిరిగి పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు. ఆధికారమే లక్ష్యంగా దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ నమ్మిన సిద్ధాంతం కొరకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అందరం కలిసి పనిచేద్దామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ రైతులకు నిరుద్యోగులకు, మహిళలకు, అన్ని వర్గాలకు మెప్పించే విధంగా బడుగు బలహీన వర్గాలకు 500రూ.లకు గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే సొంతంగా ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మాణంకు రూ. 5లక్షలు ఆర్థిక సాయం చేసి సొంత ఇల్లు కల నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.



బిఆర్ఎస్ పాలనలో విద్యుత్ బిల్లు చెల్లించడంలో అలస్యమైతే పేద, మధ్య తరగతి ప్రజలకు విద్యుత్ నిలిపివేయడంతో నానా ఇబ్బందులకు గురయ్యారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో 200యూనిట్ల లోపల విద్యుత్ ఉచితంగా అందజేస్తామని అలాగే నిరుద్యోగులకు రూ.10లక్షల వరకు వడ్డీ లేని ఋణా సదుపాయం కల్పిస్తామని తెలిపారు. అలాగే మొదటి సంవత్సరంలో 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. రైతులు ఎప్పుడాఎప్పుడా అని ఎదురు చూస్తున్న ఋణమాఫీని ఏకకాలంలో రూ.2లక్షల వరకు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా కార్మికులు కర్షకులు ఎదురు చూస్తున్న మూలపడిన ముత్యంపేట కర్మాగారంను తెరిపిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి కాంగ్రెస్ జెండాను ఎగురవేద్దామని పిలుపునిచ్చారు.

## బాల్కొండ నియోజకవర్గ ప్రముఖ వ్యాపారవేత్తను కలిసిన కాంగ్రెస్ నాయకుడు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



బాల్కొండ నియోజకవర్గ ప్రముఖ వ్యాపారవేత్త, ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్‌రెడ్డిని పట్టణానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డా.బెజ్జారపు శ్రీనివాస్ ఆదివారం మార్యదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ హఫీజ్, రాంప్రసాద్, కంబ సురేష్, ఎల్లా నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నేత జువ్వాడి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలోని తోట లక్ష్మారెడ్డి రాఘవపేట గ్రామంలో తోట లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, సంతోష్‌ల నానమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నేత జువ్వాడి కృష్ణారావు ఆదివారం పరామర్శించారు. అనంతరం తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచారు. ఆయన వెంట మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మెన్ తిపిరెడ్డి అంజిరెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజు సదానంద్ చారి, గోపిడి అక్కపెల్లి, తదితరులు పాల్గొన్నారు.

## సహకార కేంద్రాల్లో జన ఔషధ కేంద్రాల ఏర్పాటు హర్షణీయం

మోత్కూరు, ప్రభాతవార్త :
కేంద్ర ప్రభుత్వం సహకారా సంఘాలలో జన ఔషధ కేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షనీయమని మోత్కూరు వినియోగదారుల సంఘం అధ్యక్షుడు పోచం సోమయ్య అన్నారు. ఆదివారం మోత్కూరులో పత్రిక ప్రకటనను విడుదల చేస్తూ .. భారతదేశంలో నూటికి ఎనభై శాతం ప్రజలు అనారోగ్యానికి గురై ఔషధాల కోసం అధిక మొత్తంలో ఖర్చుపెట్టి నష్టపోతున్నారని తెలిపారు. వారి కోసం కేంద్ర ప్రభుత్వం చౌకగా దొరికే జనరిక్ ఔషధాలు ప్రజలకు అందుబాటులో ఉండదానికి సహకార సంఘాల్లో ఉంచడానికి నిర్ణయించడం చాలా శుభపరిణామం అని తెలిపారు. జనరిక్ మందులు బయట మార్కెట్ కంటే 80 శాతం తక్కువ రేటుకు నాణ్యమైన మందులు బీ.పీ, షుగర్ వాటితో పాటు అన్ని రకాల జబ్బులకు జనరిక్ ఔషధాలు దొరుకుతాయని అన్నారు. ఇలాంటి జన ఔషధీ కేంద్రాలు దేశమంతటా విస్తరించాలని, ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. నిరుద్యోగులైన యువకులకు ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు జువ్వాడికి లేదు

**-బిఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ పట్టణాధ్యక్షుడు ఆరిసె మురళి**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
బిఆర్ఎస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కుల కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఎస్సి సెల్ మెట్‌పల్లి పట్టణాధ్యక్షుడు ఆరిసె మురళి తెలిపారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని కాంగ్రెస్ పార్టీ అది నుండి విస్మరిస్తోందని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఆది నుండి విస్మరిస్తోందని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ చేస్తున్నారాని తెలిపారు. వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ సరఫరాను నిరంతరం అందించడం ఓర్వలేకనే టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారాని తెలిపారు. తెలంగాణాలో వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ మాత్రమే అవసరమని రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలను ఖండించారు. రైతులకు ఎప్పుడు ఎం కావాలో సిఎం కెసిఆర్‌కు తెలుసునని, ఆయన ప్రత్యేక సలహాలు ఇక్కడ అవసరం లేదని తెలిపారు. దివంగత ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయంలో మంత్రిగా ఉన్న జువ్వాడి రత్నాకర్‌రావు షుగర్ ఫ్యాక్టరీలో కమిటి మెంబర్‌గా ఉన్నారాని గుర్తు చేశారు. అప్పుడే షుగర్ ఫ్యాక్టరీ గురించి పట్టించుకోలేదని జువ్వాడి ఇప్పుడు ఏ ముఖంతో షుగర్ ఫ్యాక్టరీ గురించి మాట్లాడుతున్నారాని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి కాంగ్రెస్ నాయకులకు మతిభ్రమించి మాట్లాడుతున్నారాని విమర్శించారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, రాష్ట్ర ముఖ్యమంత్రి కెటిఆర్, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితలపై అనుచిత వాఖ్యలు చేస్తే కాంగ్రెస్ నాయకులకు తగిన గుణపాఠం చెబుతారాని హెచ్చరించారు. తమ పార్టీ నాయకులకు



విమర్శించే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. అలాగే కోరుట్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగరరావు ఆధ్వర్యంలో ఆయన తనయుడు, యశోద ఆసుపత్రి వైద్యుడు డా.కల్వకుంట్ల సంజయ్ స్థానిక ప్రజలకు అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికే కృషి చేస్తున్నారాని ఆయన పైన కూడా అనుచిత వాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సోమిడి రఘు, నాయకులు కోల ప్రశాంత్, సుంకె ప్రశాంత్, అసతి శంకర్, సోమిడి శివప్రసాద్, మేకల నరేష్, భూరం విశ్వాస్,

## వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల అందజేత

ఇబ్రహీంపట్నం / మల్లాపూర్ - ప్రభాతవార్త :
ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో నివసిస్తున్న గరక పోచన్న ఆనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మెట్‌పల్లి వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించి 25కెజిల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్‌గౌడ్, ఆశోక్‌గౌడ్, మణిదీప్, రాజేష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**
మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట్, సిరిపూర్ గ్రామాలలో నివసిస్తున్న మొక్కన్న లక్ష్మినరసయ్యచారి, జగదీష్ ఆనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మెట్‌పల్లి వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించి 25కెజిల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సుర్గి



శ్రీనివాస్‌గౌడ్, ఆశోక్‌గౌడ్, మణిదీప్, రాజేష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్‌పై అవిశ్వాసానికి వినతి అందజేసిన డైరెక్టర్లు

*మర్రిగూడ, జూలై 16 ప్రభాతవార్త*
మర్రిగూడ పిఎసిఎస్ చైర్మన్‌పై మెజార్టీ డైరెక్టర్లు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌ను తొలగించేందుకు గాను అవిశ్వాస తీర్మానాన్ని ప్రకటించాలని కోరుతూ ఏడుగురు సంఘ డైరెక్టర్లు డీసీవో రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మర్రిగూడ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలులో రూ. 45 లక్షల అవినీతి చోటుచేసుకుందని రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. అవినీతిపై నిగ్గు తేల్చాలని రైతులు గత వారం రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఈ మేరకు ప్రాథమిక విచారణ చేసిన అధికారులు ఇంచార్జి సాయికుమార్‌ను సస్పెండ్ చేస్తూ చైర్మన్, సీఈవోలకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. డీసీవో ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారి విచారణ చేసి 45 మంది రైతుల వద్ద నుండి వాంగ్మూలం సేకరించారు.



సొసైటీలో జరుగుతున్న అవకతవకలపై చైర్మన్ పట్టించుకోవడం లేదని మెజార్టీ డైరెక్టర్లు అవిశ్వాసం పెట్టి ఆయనను తొలగించాలని డీసీవోకు సభ్యులు సంతకాలతో కూడిన లెటర్‌ను అందజేశారు. సొసైటీలో మొత్తం 12 మంది డైరెక్టర్లు ఉన్నారు. చైర్మన్‌పై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన వారిలో మల్రెడ్డి అనంతరెడ్డి, బాయికాడి ఏడుకొండలు, మహేశ్వరం మారెమ్మ, పగుడాల లింగయ్య, మామిడి యాదయ్య, చామకూర తేజశ్రీ, ఉప్పునూతల మల్లయ్యలు ఉన్నారు.

## అందుబాటులో ఎరువులు, యూరియా

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఎరువులు, యూరియా అందుబాటులో ఉందని పిఎసిఎస్ చైర్మన్, కెడిసిసి బ్యాంక్ జిల్లా డైరెక్టర్ గుజ్జుల రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంటియు 1010 25 కిలోల బస్తా 881 రూపాయలని, కెఎన్ఎం 118 25 కిలోల బస్తాకు 881 రూపాయలని, బిపిటి 5204 25 కిలో బస్తా 890 రూపాయలని, యూరియా 267 రూపాయలని, డిఏపి 1350 రూపాయలని, 20-20-0-13 1100 రూపాయలని తెలిపారు. టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని, కావాల్సిన రైతుల పట్టాదారు పాసు బుక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్‌లతో సంఘం కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## 11వ రోజు కొనసాగిన సమ్మె

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల గ్రామ పంచాయతీ కార్మికులు, ఉద్యోగుల సమ్మె కొనసాగుతుంది. వారు చేపట్టిన సమ్మె ఆదివారం 11వ రోజుకు చేరింది. నిరవధిక సమ్మెలో భాగంగా తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భిక్షాటన చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె ఆగదని అన్నారు.

## జిల్లా చైర్మన్‌కు ఘనంగా సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొలిపాక నర్సయ్యను పెద్దపల్లి పట్టణ తెనుగువాడ ముదిరాజ్ సంఘం డైరెక్టర్స్, సంఘ సభ్యులు, కుల పెద్దలు కలిసి శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం ఆవరణలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించి, అభినందనలు తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండలం దొంతపూర్ గ్రామానికి చెందిన జక్కి శ్రీనివాస్ 20 రోజుల క్రితం మరణించగా మృతిని కుటుంబ దీనస్థితిని తెలుసుకున్న నేతకాని సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,నక్కల పేట గ్రామ వాస్తవ్యులు గంజాయిల చంద్రకాంత్,బాధిత కుటుంబ సభ్యులకు రూ.10 వేల నగదుతో పాటు బియ్యం,కిరాణా సామాగ్రిని అందించారు.ఈ సందర్భంగా చంద్రకాంత్ మాట్లాడుతూ శ్రీనివాస్ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా,తన మరణంతో మరింత దీనస్థితి ఏర్పడిందని దాంతో తన వంతుగా చిరు కొంత సాయం అందించాలని పేర్కొన్నారు.మరికొందరు దాతలు లేదా ప్రభుత్వం స్పందించి లావణ్య కుటుంబానికి అండగా నిలవాలని చంద్రకాంత్ కోరారు.కార్యక్రమంలో నక్కల పేట మాజీ సర్పంచ్ శ్రీహరి,నేతకాని కుల సంఘం నాయకుడు గంగరాజు పాల్గొన్నారు.

## టిఫిన్ బైటక్‌లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ప్రతీ రోజూ ఒక గ్రామంలో ప్రజలతో కలిసి మమేకం అవ్వాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన టిఫిన్ బైటక్ కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామంలో గ్రామ ప్రజలతో కూర్చొని అల్పాహారం చేస్తూ వారి సమస్యలు, బాధలు ఆదివారం అడిగి తెలుసుకొన్నారు. వారి సమస్యల పరిష్కారానికి బిజెపి కృషి చేస్తుందని, ప్రతీ రోజు నియోజక వర్గ పరిధిలో రోజు ఒక్కో గ్రామంలో ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని సురేష్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, మాజీ ఎంపిటిసి గంట సది, రేండ్ల వేణు, అరెల్లి కిరణ్, గడ్డం అరవింద్, దువ్వాడి దిలీప్, గుర్రపు అనిల్, గుండు అజయ్, సముద్రాల రాజమౌళి, జన్నూరి ఆంజనేయులు, గోలి సుధాకర్, కొయ్యడ శ్రీనివాస్, కట్కూరి సత్యనారాయణ రెడ్డి, మోర మనోహర్, మోలుగురి రాజవీరు, కందునూరి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎల్ రమణ కుటుంబాన్ని పరామర్శించిన బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :



కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ తండ్రి అయిన కీర్తిశేషులు ఇటీవల మరణించడంతో ఆదివారం జగిత్యాలలో నిర్వహించిన సంస్మరణ సభలో కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల కాంతయ్యలు ఉన్నారు.

## క్రీడా సామాగ్రి పంపిణీ

ఎలిగేడు,ప్రభాతవార్త :



వాలీబాల్ ఆడే యువకులు తమ ఆటకు కావాల్సిన సామాగ్రిని అందజేయాలని స్థానిక క్రీడాకారులు జూలపల్లి జడ్పిటిసి,కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొద్దుల లక్ష్మణ్‌ని కోరగా స్పందించినా జడ్పిటిసి లక్ష్మణ్ కేసీఆర్ సేవాదళం సభ్యులు దండే వెంకటేశం శతల్ల కాంతయ్య చేతుల మీదుగా వాలీబాల్ కిట్‌ని వారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ తొగారు శ్రీను,పురేళ్ళ గంగయ్య,గడ్డమిది శ్రీను,కొక్కుల రాజమౌళి,రాజన్నల శేఖర్,బొజ్జ రమేష్,మద్దెల నరేష్,పెనరు స్వామి,పోచాలు,రాజేశం, క్రీడాకారులు పాల్గొన్నారు.




## కొమిరే సంజీవ్ పార్థివదేహానికి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు కొమిరే సంజీవ్ అదివారం అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివదేహానికి పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి నివాళ్లు అర్పించారు.టిఎస్‌పిటిడిసి చైర్మన్ గూడూరి ప్రవీణ్,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, మండల అధ్యక్షుడు అగ్గిరాములు, కార్మిక విభాగం అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్,నాయకులు బొల్లి రామ్మోహన్,ప్రధాన కార్యదర్శి మ్యాన రవి, ఎండి మునీర్,నాయకులు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.అంతిమ యాత్రలో నాయకులు పాల్గొన్నారు.

## వార్డులలో బూత్ కమిటి సమావేశాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని 9,10,22 వార్డులలో బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం,బూత్ కమిటి నియమాకాలు పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అధ్యక్షతన నియమించి సమావేశాలు నిర్వహించారు.బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు కొమిరే సంజీవ్ మృతిపట్ల నాయకులు 2 నిమిషాలు మౌనం పాటించి అనంతరం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు తెలంగాణలో సిఎం కేసిఆర్ పాలనలో అందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణలో అత్యధిక మంది కార్యకర్తలు కలిగిన అతి పెద్ద రాజకీయ పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు.ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భూక్య రెడ్డి నాయక్, లింగంపెల్లి సత్యనారాయణ, కల్లూరి లత, దడిగేల శ్రావణ్ , మ్యాన రవి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం.. సీఎంఆర్ఎఫ్

వీర్నపల్లి, ప్రభాతవార్త:



నిరుపేదలకు వరంలా ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసాగా నిలుస్తుందని భారాస జిల్లా యువజన విభాగం నాయకుడు మాచర్ల హరీష్‌పటేల్ పేర్కొన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో ఆదివారం లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. నిరుపేదల ఆసుపత్రి ఖర్చులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్‌కు ధీటుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అన్ని వార్గల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, నాయకులు నారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

# 2వ రోజు ఒకటవ వార్డులో ప్రజా ఆశీర్వాద యాత్ర

### - పాల్గొన్న ఆ నలుగురు నాయకులు





**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గంలో మొదలైన ప్రజా ఆశీర్వాద యాత్ర రెండవ రోజు మున్సిపల్ కార్పొరేషన్ ఒకటవ డివిజన్‌లో జరిగింది రాష్ట్ర ముఖ్యమంత్రి, టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్‌ను మూడవ సారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరుతూ ప్రారంభించిన ప్రజా ఆశీర్వాద యాత్ర ఆదివారం నాడు రెండవ రోజు 1వ డివిజన్ విలేజీ రామగుండంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున డివిజన్ ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు. యాత్రకు విచ్చేసిన నాయకులు కందుల సంధ్యారాణి, మిర్యాల రాజిరెడ్డి, పాతపల్లి ఎల్లయ్య యాదవ్, కొంకటి లక్ష్మినారాయణకు మంగళ హారతులతో స్వాగతం పలికి, పూలమాలలు వేసి, శాలువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాద యాత్రకు అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు, మహిళలు అంతా మద్ధతు తెలుపుతూ వారు కూడా మా వెంట నడుస్తామని అందరూ ముందుకు రావడం సంతోషకరంగా భావిస్తున్నామని అన్నారు. మీ అందరి సహకారంతోఈ ప్రాంత సమస్యల పట్ల నిరంతరం పోరాడుతామని, గత నాలుగు సంవత్సరాల కాలంగా అనేక రకాలుగా మోసపోయిన బాధితుల కుటుంబాలకు బాసటగా నిలుస్తామని, ముఖ్యంగా ఆర్ఎఫ్‌సిఎల్ కార్మికులకు అండగా ఉంటామని తెలిపారు. నాయకులు మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ నాయకులని, కార్యకర్తలని ఎమ్మెల్యే చందర్ అణగదొక్కుతూ పాశవిక ఆనందం పొందుతూ, బిఆర్ఎస్ పార్టీని బలహీనం చేస్తున్నందు వల్ల కార్యకర్తలనను బిఆర్ఎస్ పార్టీని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగానే ఈ ప్రజా ఆశీర్వాద యాత్ర కొనసాగించడం జరుగుతుందని అన్నారు. సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లన్న మాట్లాడుతూ నియోజక వర్గంలో ఆర్ఎఫ్‌సిఎల్, మెడికల్ కాలేఈజ, మున్సిపాలిటీ, ఇసుక, బూడిద కుంభ కోణం, ఎన్టీపీసీ ఓబి కాం ట్రాక్టులలో నేరుగా ఎమ్మెల్యేపై ఆరోపణలు ఉన్నందు వలన నియోజక వర్గంలో ఎమ్మెల్యేపై విశ్వాసం కొల్పోతున్నందు వల్ల సమర్ధులై పార్టీకి కంకణ బద్ధులై ప్రజలలో విశ్వాసం ఉన్న వారికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి నియోజక వర్గంలో మరోసారి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలిచే విధంగా అధిష్టానం ఆలోచించాలని తెలియజేశారు. కొంకటి లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే చందర్ మేము చేస్తున్న యాత్రకు అడుగు అడుగునా అడ్డుపడుతూ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. పద్ధతి మార్చుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజా ఆశీర్వాద యాత్రకు మద్ధతు ప్రకటించి, నేడు యాత్రలో పాల్గొన్న సింగల్ విండో చైర్మన్ భయ్యాపు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చందర్‌ను నమ్ముకుంటే చివరికి అన్యాయం తప్పదని, ప్రత్యక్షంగా అనుభవించిన వ్యక్తిగా మీ యొక్క ఆశీర్వాద యాత్రకు నేను పూర్తిగా మద్ధతు తెలుపుతున్నానని అన్నారు. ఎమ్మెల్యే చందర్ ఎమ్మెల్యే పదవీకి అర్హత లేదని, కింది స్థాయి నాయకులను ఎవర్ని కూడా మండల స్థాయిలో ఎదగకుండా, అర్హత లేని వ్యక్తిని అందలం ఎక్కించే ప్రయత్నంలో చాలా సార్లు విఫలం అయ్యి నవ్వుల పాలు అయినా కూడా అది కూడా పాశవిక ఆనందంగానే చూస్తాడని అన్నారు. అవినీతి ఎమ్మెల్యేగా పేరు సంపాదించిన చందర్ ప్రజా విశ్వాసం లేని కోరుకంటి చందర్‌ను తప్పించి నాయకు అర్హత ఉందని హైకమాండ్ భావిస్తే నేను కూడా ఎమ్మెల్యే పోటీకి బరిలో నిలుస్తా నలుగురితోపాటు వారికి మద్ధతు ఇస్తూ వీరి యాత్రకు మద్ధతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశోరాం సిమెంట్ కర్మాగారంలో పర్మినెంట్ కార్మిక సంఘం అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దాడి మహేష్, చిలుకూరు సతీష్, అంజి, డివిజన్ మహిళలు బొద్దుల లక్ష్మి, కాసర్ల వనిత, శాంతమ్మ, గంగమ్మ, శ్రీలత, మంత్రి వెంకటమ్మ, పురాణ మల్లమ్మ, బద్రి స్రవంతి, అనిత, తోట పద్మ, డివిజన్ యువకులు గన్న శ్రావణ్, ఎడ్ల రాకేష్, బద్రి హరీష్, కుమార్, సల్మాన్, అజార్, బాబర్, చింటూ, రమేష్, సురేష్, శేఖర్ తదితరులున్నారు.

## రాఘవపట్నంలో ఎస్ఎస్‌జి ఇంటింటి సర్వే

### - పరిశీలించి అవగాహన కల్పించిన పిడి లక్ష్మినారాయణ

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో ఎస్ఎస్‌జి ఇంటింటి సర్వే పనులు సర్పంచ్ రాగం శంకరయ్య ఆధ్వర్యంలో పిడి లక్ష్మినారాయణ గ్రామంలోని వార్డుల్లో తిరుగుతూ ఇంకుడు గుంతలు తడిపొడి చెత్త సేకరణ మరుగుదొడ్లు ఇంటింటికి ఉన్నాయా లేదా అన్న అంశాలను పరిశీలించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిడి లక్ష్మినారాయణ మాట్లాడుతూ మలవ్యర్థాల, పొడిచెత్త బయో డిగ్రేడబుల్ వ్యర్ధాలను సురక్షితంగా నిర్వహించడం, వృదా నీటి నిర్వహణ గురించి గ్రామంలో ఎస్ఎస్‌జి ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి కుటుంబానికి మరుగుదొడ్డి ఉందా లేదా ఉంటే ఏ రకం, చేతులు కడుక్కోవడానికి సౌకర్యం గురించి, కుటుంబ సభ్యులు మలవిసర్జనకు ఎక్కడికి వెళ్తారు. మరుగుదొడ్డి నుండి మానవ వ్యర్థాలు ఎక్కడ వెళ్తుందో అడిగి తెలుసుకోవాలని, తడిపొడి చెత్త వేరువేరుగా వేయించాలని, ఇంకుడు గుంతలను ఉపయోగించి నీరు ఇంటి ఆవరణలోని నిల్వ ఉండకుండా చూసే విధంగా, ప్రజలకు అవగాహన కల్పించాలని వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన



కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడి లక్ష్మినారాయణ, ఏపిడి నరేష్, డిపిఓ దేవరాజ్, ఎంపివో సురేష్‌రెడ్డి, సర్పంచ్ శంకరయ్య, ఎంపిటిసి మధుకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ అంజయ్య, పంచాయతీ కార్యదర్శి కనకలక్ష్మి, గొల్లపల్లి మండల కార్యదర్శిలు, అంగన్వాడీ టీచర్స్ రమాదేవి, జలజ, రమ, వివోలు నీరజ, మల్లేశ్వరి, జీవన్, లైబ్రరీ ఇంచార్జీ తిరుపతి, ఎఎన్ఎం బుజ్జమ్మ, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# కర్ణాటక ఫలితాలు తెలంగాణలో పునరావృతం

**చొప్పదండిప్రభాతవార్త:** కర్ణాటక ఫలితాలు తెలంగాణలో పునరవృతమై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎల్‌డిఎమ్ ఆర్‌సి కో ఆర్డినేటర్ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సంగీతం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు ఈమేరకు రిజర్వుడ్ నియోజక వర్గాల్లో లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ మిషన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేయగా వారు పాల్గొని మాట్లాడారు. కర్ణాటక ఫలితాలతో తెలంగాణ రాష్ట్రంలో నాయకులలో, ప్రజలలో నూతన ఉత్సాహం వచ్చిందని అదే ఊపులో తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి దళితుల పట్ల బడుగు బలహీన వర్గాల పట్ల, రైతుల పట్ల, అనుకూలంగా ఉందని, వారి అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ హయంలో వచ్చాయని అన్నారు. వారం రోజుల్లో బూత్ స్థాయి నుండి మండల స్థాయి వరకు ఖాళీగా ఉన్న అన్ని విభాగాల కమిటిలను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ పురం రాజేశం, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్,



నాయకులు కడారి శంకర్, మునిగాల రాజేందర్, మావురం రాములు, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, జక్కుల అనిల్‌కుమార్, గొల్లె సంపత్, జాడి రాజు, చుప్ప శ్రీనివాస్, కట్టెకొల శ్రీనివాస్, సత్తు శ్రీనివాస్, కునమల్ల రాజశేఖర్, భూస బీమయ్య, ఈర్ల స్వామి, జక్కుల జనార్ధన్, డొంగరి రమేష్, ఒరుగల రమేష్, మారం శ్రీనివాస్ యాదవ్, పెరుక శ్రీనివాస్, బండారి రాజేష్, దుర్గం చరణ్ తేజ్, నల్లాల అఖిల్, పురం చింటు, తదితరులు పాల్గొన్నారు.

## కళాతపస్వి యెల్లా పోశెట్టి బయోపిక్



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని పద్మశాలి సంఘం భవనంలో జిల్లా సాంస్కృతి కళాసంస్థల సమాఖ్య గౌరవ అధ్యక్షులు బొద్దు రాములు అధ్యక్షతన కళాతపస్వి యెల్లా పోశెట్టి బయోపిక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డిపిఆర్‌వో మామిండ్ల దశరథం ముఖ్య అతిథిగా హాజరై బయోపిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపిఆర్‌వో మాట్లాడుతూ యెల్లా పోశెట్టి గత 35 సంవత్సరాలుగా చేసుప్తన్న సాంస్కృతిక కళారంగ సేవలను గుర్తించి బయోపిక్ తీయడం అభినందనీయమన్నారు. తెలంగాణ అక్రిడేషనల్ ఆర్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మురళీధర్ దేశ్‌పాండే మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత కళలు కళాకారులను వెలికితీసి చాటి చెప్పిన ఘనత యెల్లా పోశెట్టిదిన అన్నారు. కళాకారులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం కోసం ఎంతో ప్రయత్నం చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపీపీ బండ మల్లేశం, వేములవాడ నృత్య కళానికేతన్ సేవాసంస్థ అధ్యక్షులు మానువాడ లక్ష్మీనారాయణ,. నెల్లూరు కళా సంస్థల అధ్యక్షులు షేక్ ఖుద్దూస్ పాషా, సమాఖ్య ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, సమాఖ్య కోశాధికారి బుర్ర శంకరయ్య, సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు సోమినేని బాలు, ప్రెస్ మీడియా కార్యదర్శి బొడ్డు నారాయణ, స్క్రీన్ ప్లే దర్శకులు నాదమునుల రామారావు, వ్యాఖ్యాయిని ద్రాక్షాయని, కెమెరామెన్ నిజాముద్దీన్, గ్రాఫిక్స్ జగదీష్, ముస్తఫా, రాధిక, సరిత, రజని, రాజు, బొజ్జ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని 2ఎ మోరీపై ఫ్లైఓవర్ నిర్మించాలి

### - బిఎస్‌పి రామగుండం ఇన్‌ఛార్జి గోలివాడ ప్రసన్న కుమార్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని 2ఎ మోరీపై ఫ్లైఓవర్ నిర్మించాలని బిఎస్‌పి రామగుండం ఇన్‌ఛార్జి గోలివాడ ప్రసన్న కుమార్ డిమాండ్ చేశారు. స్థాని లెనిన్ నగర్‌లోని 2ఎ మోరీ వల్ల ప్రజల ఇబ్బందులను బిఎస్‌పి పార్టీ సీనియర్ నాయకులు దేవునూరి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి గోలివాడ ప్రసన్న కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్‌లో ప్రతి సంవత్సరం 100 కోట్లనిధులు మంజూరు చేస్తున్నారని, సిఎం కెసిఆర్ చిత్ర పటాలకు పాలాభిషేకాలు చేశారని, కానీ అభివృద్ధి అనేది ఆమడ దూరంలో ఉందని, గోదావరిఖని లెనిన్ నగర్‌లో 2ఎ మోరీ వద్ద వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో కనీసం ప్రజల ఇటు నుంచి అటు పోలేని పరిస్థితులున్నాయని, ఇప్పటికైనా 2ఎ మోరీపై ఫ్లైఓవర్ నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు జనగామ మల్లేష్, తంద్ర శంకర్, బంగారి పట్టాభి, వెంకటేష్, శేఖర్, గుర్రాల రఘు, రమేష్ తదితరులున్నారు.

## అందరినీ సమానంగా చూసే బాధ్యత ప్రభుత్వానికి లేదా

### - ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** అందరినీ సమానంగా చూసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానిక నాయకులపై లేదా అని వేములవాడ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం బీసీ బంధు రూపంలో బీసీలకు పది లక్షల రూపాయల ఆర్థికసాయం చేయాల్సింది పోయి దశాబ్ది ఉత్సవాలలో బీసీలకు చేయూత పథకం కింద లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించింది. ఆ నిర్ణయానికి స్వాగతిస్తూ కొందరు లబ్ధిదారులు ఆఫీసుల చుట్టూ తిరుగుతూ అప్లికేషన్లు పెట్టుకున్న లబ్ధిదారులకు కొన్ని నిబంధనతో కూడిన కండీషన్స్ పెట్టి చేయూత పథకానికి అర్హులైన లబ్ధిదారులను దూరం పెట్టిందన్నారు. బీసీ కులాలను మోసం చేస్తూ దరఖాస్తు పెట్టుకున్న లబ్ధిదారులు వేల సంఖ్యలో ఉంటే వచ్చేది మాత్రం పదుల సంఖ్యల్లో కూడా లేదన్నారు. అలాగే అధిక సంఖ్యలో పేదలు ఉన్న కొన్ని బీసీ వర్గాలకు, పద్మశాలి, యాదవ, గొల్ల, కురుమ, గౌడ, మున్నూరుకాపు, మరికొన్ని బీసీ వర్గాలకు ఈ ప్రభుత్వం మొండి చేయి చూపించడం సరైన నిర్ణయం కాదని వారిని చిన్న చూపు చూడడం చాలా బాధాకరమన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ





## - నగరంలో పలు డివిజన్‌లలో పాల్గొన్న మంత్రి గంగుల

**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల పండుగ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ పట్టణంలో 24వ డివిజన్ కిసాన్ నగర్ కాళికామాత ఆలయం, రాంనగర్ మున్నూరు కాపు ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. ప్రజలంతా కులమతాలకు అతీతంగా ఎంతో సంతోషంగా ఈ బోనాల పండుగను జరుపుకుంటున్నారని, ఆ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు మంత్రి పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాల్ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఎంత చదివినా, దేశ, విదేశాలకు వెళ్లినా మన ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందజేసే విధంగా అందరూ కలిసికట్టుగా ఈ సంప్రదాయాన్ని కొనసాగించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, గ్రంధాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్, కార్పొరేటర్లు బోనాల శ్రీకాంత్, కుర్ర తిరుపతి, ఎడ్ల సరిత అశోక్, మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్, ఎంఆర్.మున్నూరుకాపు సంఘం గౌరవ అధ్యక్షులు రాజేందర్, అధ్యక్షులు నాంచారి రాజయ్య, ప్రధాన కార్యదర్శి వేదంతం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు చల్ల హరికృష్ణ, శ్రీరామ్, నరేందర్, కమిటీ సభ్యులు, కుల పెద్దలు, మున్నూరు కాపు మహిళలు, పెద్ద ఎత్తున పోచమ్మ బోనాల మహోత్సవంలో పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

# అస్తవ్యస్తంగా స్మార్ట్ సిటీ పనులు

## - ప్రణాళిక లేకుండా రోడ్లు, డ్రైనేజీ పనుల నిర్మాణం

## - 25వ డివిజన్‌ని సందర్శించిన కాంగ్రెస్ బృందం



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** నగరంలో ఒక ప్రణాళిక లేకుండా అస్తవ్యస్తంగా స్మార్ట్ సిటీ పనులు జరుగుతున్నాయని కాంగ్రెస్ బృందం ఆరోపించింది. స్థానిక 25వ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు దీకొండ శేఖర్ బాబు నేతృత్వంలో కాంగ్రెస్ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్మార్ట్ సిటీ పనులు అస్తవ్యస్తంగా జరుగుతున్నాయని, రోడ్లు ఉన్నచోటే తవ్వి మరల రోడ్లు వేస్తున్నారని, రోడ్లు లేని చోటు అసలు పట్టించుకోవడం లేదని, అస్తవ్యస్తంగా డ్రైనేజీ పనులు చేస్తున్నారని, దీని ద్వారా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బృందం సభ్యులు పేర్కొన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కళ్ళు తెరిచి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్‌రెడ్డి, పిసిసి సెక్రెటరీ వైద్యుల అంజన్‌కుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్‌కుమార్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు లింగంపల్లి బాబు, ఎస్సీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి సబ్ స్టేషన్‌లో లాగ్ బుక్ పరిశీలించిన పిసిసి సభ్యుడు కోమిటిరెడ్డి



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఇరవై నాలుగు గంటలు విద్యుత్తు ఇస్తున్నామని రైతులను మోసం చేసేది చాలక రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరించి రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్న బిఆర్ఎస్ నాయకులు బండారం బయట పెట్టడానికి సబ్ స్టేషన్‌లో లాగ్ బుకన పరిశీలించామని పిసిసి మెంబర్ దనగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమిటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. దాదాపు ప్రతి గంట, రెండు గంటలకు ఒకసారి ట్రిప్ అయినట్టు ఎల్సి పేరు మీద గంటలు గంటలు సరఫరా నిలిపివేసినట్టు లాగ్ బుక్‌లో ఉందని అన్నారు. ఒక జెఎల్ఎంకు మూడు వందల సర్వీసులు ఉండాల్సింది, ఒక ఏఎల్ఎంకు అయిదు వందల సర్వీసులు ఉండాల్సింది, లైన్ మెన్‌కు మూడు వేల సర్వీసులు ఉండాల్సింది, కానీ ఒక్కొక్క లైన్ మెన్‌కు పది వేల సర్వీసులపైననే ఉన్నాయని, సిబ్బంది వాపోతున్నారని నరేందర్‌రెడ్డి అన్నారు. సిబ్బంది కొరత వల్ల సమస్య పరిష్కరించడానికి గంటలు గంటలు స్యం పడుతుందని, మెటీరియల్ కొరత కూడా ఉందని అన్నారు. ఓఎన్ఎం స్టాఫ్ రిక్రూట్‌మెంట్ లేకపోవడం వల్ల క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారం కావడం లేదని నరేందర్‌రెడ్డి అన్నారు. ఇవన్నీ సమస్యలు పరిష్కరించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న బిఆర్ఎస్ పాలకులు సిగ్గులేకుండా కాంగ్రెస్ పార్టీపై మాట్లాడడమేంటని ఆయన అన్నారు. ఇరవై నాలుగు గంటల కరెంటు కొనుగోలు చేసినట్టు చూపి కోట్ల రూపాయల స్కాంకు పాల్పడుతున్నారని నరేందర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు శ్రవణ్‌నాయక్, ఎండి.తాజ్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, ఎండి.చాంద్, మామిడి సత్యనారాయణరెడ్డి, గాదె శివరాం, వనపర్తి నవీన్, రంగానాయక్, షేక్ శేహెన్ష, భారీ, జిలకర రమేష్, నేహాల్, బషీర్, కీర్తికుమార్, సోహెల్, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐసిఏఆర్ - 95వ వ్యవస్థాపక, సాంకేతిక దినోత్సవం

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసిఏఆర్) 95వ వ్యవస్థాపక సాంకేతిక దినోత్సవం పురస్కరించుకుని రైతులకు, మహిళా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 16.7.2023 నుండి 18.07.2023 వరకు కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.... రైతులకు వివిధ అంశాలపై సాంకేతిక పరిజ్ఞానం అందించడం కోసం భారతదేశంలోని జాతీయ పరిశోధన కేంద్రం అనుబంధ సంస్థలు కృషి చేస్తూ గ్రామాలలో ఉన్న రైతులకు కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా వ్యవసాయంలో వస్తున్న నూతన పరిజ్ఞానాన్ని చేరవేస్తున్నాయని అన్నారు. వ్యవసాయం వ్యవసాయ అనుబంధ రంగాలలో తగిన సమాచారాన్ని కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా తెలుసుకుంటూ రైతు ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా రిటైర్డ్ ఏడిఏ రామచంద్ర రావు మాట్లాడుతూ.... ప్రస్తుత వాతావరణం పరిస్థితులలో వస్తున్న మార్పుల వల్ల వ్యవసాయ రంగం అనేక సమస్యలను ఎదుర్కొంటుందని అధిక దిగుబడులు పెంపొందించుకునే క్రమంలో విపరీతమైన రసాయన ఎరువులు, పురుగు మందులు వాడడం వలన నేలసారం క్షీణిస్తూ వాతావరణం కలుషితమవుతుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ నేల ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం కోసం సేంద్రియ ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులు దృష్టి సాధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దీనితో పాటు విలువ ఆధారిత ఉత్పత్తులపై ప్రత్యేక దృష్టి సారించడం వల్ల రైతుల ఆదాయం పెంచుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో దుస్థితి జ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఏ. ప్రశాంతి, డాక్టర్ ఎల్. మహేష్, జి. విజయ్, ల్యాబ్ అసిస్టెంట్ కె. సుప్రజ, మేనేజర్ బిఆర్ సింగ్, కెవికె సిబ్బంది, వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు, మహిళా రైతులు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు సైకిల్ అందజేసిన ఎంపీటీసీ

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండలంలోని పచ్చునూర్ గ్రామానికిచెందిన ఎర్రవెల్లి సదానందం పిల్లలు అక్షత, అభిరామ్ ఇద్దరు యాదవ్‌నగర్ శివారునుండి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువులకోసం సుమారు 2కిలో మీటర్లదూరం కాలినడకన ప్రతిరోజు వెల్తుంటారు. సదానందం నిరుపేద కుటుంబం కావడంతో పిల్లలకు సైకిల్ కొనే స్తోమత కూడా లేని పేద కుటుంబం కావడంతో తండ్రి ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకున్న పిల్లలు కాలినడకన వెళ్లి చదువులు కొనసాగిస్తున్నారు. మానకొండూర్ జడ్పీటీసీ శేఖర్ పుట్టినరోజు సందర్భంగా నిరుపేద విద్యార్థులకు మానకొండూర్ ఎంపీటీసీ పిట్టల కవితమధు ఆదివారం మానకొండూర్ మండల కేంద్రంలో సైకిల్ అందజేశారు. పేద విద్యార్థుల పట్ల మానవత్వాన్ని చాటుకున్న ఎంపీటీసీ మండల ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ మురళి, మండల నాయకులు గుర్రం కిరణ్, దండబోయిన శేఖర్, పిండి సందీప్, పంచాల శ్రీనివాస్‌గౌడ్, పాడాల సతీష్, మల్లేశం, బుర్ర శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మానకొండూర్ ఘనంగా జడ్పీటీసీ శేఖర్‌గౌడ్ జన్మదిన వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్ 45వ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని పల్లెమీది బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ మండల నాయకులు టపాసులు పేల్చి పండ్లు పంపిణీచేశారు. శేఖర్‌గౌడ్ జన్మదినం సందర్భంగా అభిమానులు రక్తదానం చేశారు. శ్రీనివాస్‌నగర్ మండల కేంద్రంలోని ఆదర్శనగర్‌లో శేఖర్‌గౌడ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నల్ల వంశీరెడ్డి, గ్రామసర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, పిట్టల మధు, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, శ్యాంసోన్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, రామాంజనేయ, నెల్లి మురళి, పడాల సతీష్‌గౌడ్, మునిగల ప్రవీణ్‌గౌడ్, అడపా శ్రీనివాస్, రమేష్, పంచాల శ్రీనివాస్‌గౌడ్, దండబోయిన శేఖర్, గుర్రం కిరణ్‌గౌడ్, మల్యాల తిరుపతిగౌడ్, గోపగాని నవీన్‌గౌడ్, పండి పందీప్, జగన్‌గౌడ్, రామగిరి ఆంజనేయులు, వీర్ల దిలీప్, లక్ష్మణ్, సంపత్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# అభ్యర్థిని నేనే.. గెలుపు నాదే..

## కేసిఆర్ చేసిన అభివృద్ధే..
## నా గెలుపుకు ఆది.. పునాది.. కౌశిక్‌రెడ్డి

**జమ్మికుంట, ప్రభాతవార్త:**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే 13శాసనసభ స్థానాలలో అత్యంత ప్రతిష్టాత్మకమైన హుజురాబాద్ శాసనసభ స్థానంలో రేపు డిసెంబర్ 2023లో జరగబోయే శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని నేనే.. గెలుపు నాదే.. కేసిఆర్ చేసిన సమగ్ర అభివృద్ధే.. హుజురాబాద్‌లో నా గెలుపుకు ఆది, పునాది అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఆదివారం జమ్మికుంటలో ప్రభాత వార్తతో మాట్లాడుతూ కౌశిక్‌రెడ్డి సైలెన్స్ వెనుక ఆంతర్యం ఏమిటని ప్రభాతవార్త ప్రశ్నించగా, ఆయన ఈ విధంగా స్పందించారు. రాష్ట్ర సారథి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఒకసారి ప్రజల పక్షాన, ప్రజల శ్రేయస్సు కోసం నిర్ణయం తీసుకున్నాక అందులో మార్పులు, చేర్పులు ఎలాంటివి ఉండవని, నేను సైలెంట్‌గా ఎక్కడ లేనని, గత 15రోజులుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ప్రభుత్వం నుండి ప్రజలకు రావాల్సి న కళ్యాణలక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్, గ్రామాల అభివృద్ధి పనుల కోసం అండర్ గ్రౌండ్ వర్క్ చేయడంలో నిమగ్నమై ఉన్నాడని, ప్రజల వద్దనే ఉన్నానని కౌశిక్‌రెడ్డి అన్నారు. నేటి నుండి ఈ నెల 28వ తేది వరకు నియోజకవర్గంలోని అన్ని మండలాలలోని రైతువేదికలలో అన్ని వర్గాల ప్రజలతో, రైతులతో 12రోజుల పాటు పాలు పంచుకోబుతున్నట్లు కౌశిక్‌రెడ్డి తెలిపారు. అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీ అవగాహన లేకుండా రాష్ట్రంలో ఇష్టానుసారంగా మాట్లాడు తున్నదని,



తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి మూడు పంటలకు సరిపడ ఉచిత విద్యుత్, సమృద్ధి నీరు కావాలా..? ప్రమాదపు టంచుల్లో కనుమరుగు కాబోతున్న కాంగ్రెస్ పార్టీ ఇస్తానంటున్న మూడు గంటల ఉచిత కరెంట్ కావాలా, బిజెపి మతం పేరిట సృష్టిస్తున్న మంటలు కావాలా.. రైతాంగం తేల్చుకోవాలని కౌశిక్‌రెడ్డి రైతాంగానికి విజ్ఞప్తి చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసిఆర్ వేలాది కోట్ల రూపాయల నిధులు కేటాయించి ప్రజల సంక్షేమానికి, మౌళిక సదుపాయాల రూపకల్పనకు పెద్దపీట వేసారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక్కడ బిఆర్ఎస్ పార్టీకి అధిష్టానం అనేది, నాలుగున్నర కోట్ల ప్రజలని, ఇక్కడ ముఖ్యమం త్రిని ఎన్నుకునేది తెలంగాణ ప్రజలని, ఢిల్లీలో మాకు అధిష్టానం లేదని, ముఖ్యమంత్రిని ఎన్నుకునే విధానం గాలిమోటర్‌లో వచ్చిన సీల్డ్ కావర్ నుంచి ఊడిపడదని ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి తేల్చి చెప్పారు. హుజురాబాద్‌లో అన్ని వర్గాల ప్రజలు కేసిఆర్ ముఖ్యమంత్రి పాలన పట్ల సంతృప్తిగా ఉన్నారని, ఈ నియోజకవర్గంలో చేపట్టిన దళితబంధు పథకం పైలెట్ ప్రాజెక్టుగా దేశానికే ఆదర్శంగా నిలిచిందని, దళితులు కేసిఆర్ పట్ల ప్రేమతో ఉన్నారని కౌశిక్ అన్నారు.

బిజెపి శాసనసభ్యునిగా హుజురాబాద్ నుండి ఎన్నికైన ఈటల రాజేందర్ 24 నెలల కాలంలోనియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఏ ఒక్క అభివృద్ధి పనికైనా కేంద్రం నుండి ఒక్కరూపాయి తీసుకువచ్చాడా.. అంటూ కౌశిక్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. కల్లబొల్లి మాటాలకు తలొగ్గి, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు సానుభూతి చూపడానికి సిద్దంగా లేరని, ప్రభుత్వ పరంగా, ప్రైవేట్ పరంగా నియోజకవర్గంలో చేసిన సర్వేలు బిఆర్ఎస్ పార్టీ గెలుపు సుసాధ్యమని నివేదికలు వచ్చాయని కౌశిక్‌రెడ్డి వెల్లడించారు. అధికారంలో ఉన్నప్పుడు అందరిని అనుకున్న సమయంలో, అనుకన్న స్థాయిలో ముందుకు తీసుకుపోవడానికి కొన్ని నియమ నిబంధనలు అడ్డువస్తాయని, దాని మూలంగా నియోజకవర్గంలో ఇద్దరు, ముగ్గురు నేతలు, సీనియర్లు, జూనియర్లు అసంతృప్తిగా ఉండవచ్చు.. అంతమాత్రాన అధిష్టానం వారిని దూరం చూసుకోదని, కుటుంబం అన్నాక చిన్న చిన్న సమస్యలు వస్తాయని, హుజురాబాద్ నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అంత బిఆర్ఎస్ పార్టీ వెంటనే ఉన్నారని ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి తేల్చి చెప్పారు. ఆయన వెంట ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్‌తో పాటు పలువురు సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# ఘనంగా ఐసిఏఆర్ 95వ వ్యవస్థాపక, సాంకేతిక దినోత్సవం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**




జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసిఏఆర్) 95వ వ్యవస్థాపక సాంకేతిక దినోత్స వం పురస్కరించుకుని రైతులకు, మహిళా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 16.7.2023 నుండి 18.07.2023 వరకు కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.... రైతులకు వివిధ అంశాలపై సాంకేతిక పరిజ్ఞానం అందించడం కోసం భారతదేశంలోని జాతీయ పరిశోధన కేంద్రం అనుబంధ సంస్థలు కృషి చేస్తూ గ్రామాలలో ఉన్న రైతులకు కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా వ్యవసాయంలో వస్తున్న నూతన పరిజ్ఞానాన్ని చేరవేస్తున్నాయని అన్నారు. వ్యవసాయం వ్యవసాయ అనుబంధ రంగాలలో తగిన సమాచారాన్ని కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా తెలుసుకుంటూ రైతు ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా రిటైర్డ్ ఏడిఏ రామచంద్ర రావు మాట్లాడుతూ.... ప్రస్తుత వాతావరణం పరిస్థితులలో వస్తున్న మార్పుల వల్ల వ్యవసాయ రంగం అనేక సమస్యలను ఎదుర్కొంటుందని అధిక దిగుబడులు పెంపొందించుకునే క్రమంలో విపరీతమైన రసాయన ఎరువులు, పురుగు మందులు వాడడం వలన నేలసారం క్షీణిస్తూ వాతావరణం కలుషితమవుతుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ నేల ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం కోసం సేంద్రియ ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులు దృష్టి సాధించాల్సి న అవసరం ఉందని తెలిపారు. దీనితో పాటు విలువ ఆధారిత ఉత్పత్తులపై ప్రత్యేక దృష్టి సారించడం వల్ల రైతుల ఆదాయం పెంచుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో దుస్థితి జ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఏ. ప్రశాంతి, డాక్టర్ ఎల్. మహేష్, జి. విజయ్, ల్యాబ్ అసిస్టెంట్ కె. సుప్రజ, మేనేజర్ బిఆర్ సింగ్, కెవికె సిబ్బంది, వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు, మహిళా రైతులు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 11వ రోజుకు చేరిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె


**జమ్మికుంట, ప్రభాత వార్త:**



తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ సిఐటియు అనుబంధం జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యాలయం ముందు జరుగుతున్న సమ్మె శనివారానికి 11వ రోజుకు చేరుకుంది. సూర్యుడు ఉదయించిన నుండి అస్తమించే వరకు గ్రామ పరిశుభ్రత కోసం పాటుపడుతున్న పంచాయతీ కార్మికులను పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నేరవేర్చి న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అశోక్, కార్యదర్శి రవీందర్, కార్మికులు సారయ్య, రమేష్, తిరుపతి, నాగరాజు, మొగిళి, రవి, సతీష్, అశోక్ 70 మంది కార్మికులు దీక్షలో పాల్గొన్నారు.

# బిటి రోడ్డు పనులను ప్రారంభించాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేత

**సైదాపూర్, ప్రభాత వార్త:**



సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామ ఎంపిటిసి ఏరుకొండ ఇందిరా సుధీర్, రుద్రా రపు రవితేజ ఎలబో తారం నుండి అమ్మన ˊగుర్తి వరకు సాంక్షన్ అయిన బిటి రోడ్డు పనులను త్వరగా ప్రారంభించాలని ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ పంచాయతీరాజ్ ఈఈ, కాంట్రాక్టర్, ధరణి కన్స్ట్రక్షన్ కంపెనీ వారిని పనులను ప్రారంభించాలని, రాములపల్లి వద్ద అలాగే బొమ్మకల్ గ్రామం వద్ద కల్వర్టు పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.

# హుజూరాబాద్ వార్త

## 1996 - 97 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంటలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1996 – 97 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వినాయక గార్డెన్‌లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో విద్యా భోదన చేసిన ఉపాధ్యాయులందరికి పాదపూజ చేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఇందులో భాగంగా 1996 – 97 ఎస్ఎస్‌సి బ్యాచ్ మిత్రులంతా ఒకే వేదిక వద్ద కలిసి సంతోషంతో ఆలాయ్, బలాయ్ తీసుకుని పూర్వం చదువుకున్న రోజులు గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులు నేర్పించిన పాఠాలు గుర్తు చేసుకుని ఒకరికొకరు ఆత్మీయ పలకరింపులతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొమురయ్య, కైలాసం, మనోహార్, గోపాల్ రెడ్డి, చంద్రకళ, తిరుపతి రెడ్డి, నరసింహా రాజ్, శ్రీధర్ రావు, రామనాథం, బొందయ్య, కళాధర్, మనోహార్, వరద రాజు, విద్యార్థులు దేశిని కోటి, కడల రామ్మూర్తి, మల్లిఖార్జున్, రమేష్, సురేష్, మొగిళి, అంకూష్, జగన్, నేదూరి శ్రీనివాస్, జక్కుల రాజు, సుంకర మొగిళి, అంకూస్, జగన్, నేదురి శ్రీనివాస్, జక్కుల రాజు, సుంకర శ్రీనివాస్, రమేష్, వేణు, జగన్, తదితర పూర్వ విద్యార్థుల మిత్ర బృందం పాల్గొన్నారు.

## విలాసాగర్ లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**




జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో ఆవోపా ఆధ్వర్యంలో ఐఎంఏ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం మండలంలోని విలాసాగర్ గ్రామంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సౌజన్యంతో అవోపా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు గ్రామ సర్పంచ్ పింగిళి రమాదేవి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అవోపా అధ్యక్షుడు కేఆర్‌వి నర్సయ్య మాట్లాడుతూ.... మా విజ్ఞప్తి మేరకు ఐఎంఏ జమ్మికుంట డాక్టర్ల బృందం విలాసాగర్ గ్రామానికి వచ్చి గ్రామస్థులకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన గ్రామ సర్పంచ్ పింగిళి రమాదేవి, కరీంనగర్ జిల్లా కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్ మాట్లాడుతూ.... అవోపా, ఐఎంఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరం కొరకు మా విలాసాగర్ గ్రామాన్ని ఎంచుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మా గ్రామంలో ఇంత మంది వైద్యుల ఆధ్వర్యంలో సుమారు 400 మంది గ్రామస్థులకు ఉచితంగా వైద్య సేవలు అందించి సుమారు లక్ష రూపాయల మందులను ఉచితంగా అందించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్షులు కెఆర్‌వి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బాదం సురేష్, కోశాధికారి కొండ్లే నాగేష్, ఐఎంఏ హుజురాబాద్, జమ్మికుంట అధ్యక్షులు డాక్టర్ అంకం సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఊడుగుల సురేష్ తో పాటు డాక్టర్లు సత్యం, సావిత్రి, ముక్క రాజేశ్వరయ్య, ముక్క రాము, ముక్క శరత్, బాబు, మౌనిక, రావికంటి సింధు, ముషం సురేష్, కామిశెట్టి కిషోర్, డాక్టర్ జడల శ్రీనివాస్, డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్థులు వైశ్య గ్రామస్థులు, వైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# వీపు మీద కొట్టర్రి .. కార్మికుల కడుపు మీద కొట్టకుర్రి సారు...

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలో మేజర్ గ్రామ పంచాయతీ ముందు శాంతియుత నిరవధిక సమ్మె చేస్తున్న సమయంలో అధికారులు చెత్త ట్రాక్టర్‌ను బయటకు తీపిస్తుండగా, గ్రామ పంచాయతీ కార్మికులు ఒక్కసారిగా గ్రామ పంచాయతీ గేటుకు అడ్డుగా కూర్చొని నిరసన తెలపడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు గ్రామ పంచాయతీ వద్దకు చేరుకొని కార్మికులతో మాట్లాడగా, కొడితే వీపుపై కొట్టండి సారు... కార్మికుల కడుపు మీద కొట్టకుర్రి సారు అని రెండు చేతులెత్తి దండం పెట్టి వేడుకున్నారు. శాంతి భద్రతలకు, ప్రజలకు, ఎలాంటి ఇబ్బందులు కలిగినా చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కార్మికులకు తెలిపారు. ఆదివారం సెలవు దినం అయినను ఎంపిడిఓ, ఎంపిఓ కార్మికులతో మాట్లాడి సమ్మె విరమించే ప్రయత్నం చేశారు. తక్షణమే డ్యూటీలో జాయిన్ అయితే సమ్మె కాలం జీతం చెల్లిస్తూ పని కల్పిస్తామని, మీ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, లేదంటే తదుపరి ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ప్రకారం నడుచుకోవాల్సి వస్తుందని, సీజనల్ వ్యాధులు ప్రబలించే సమయం కావునా ప్రజలను ఇబ్బంది పెట్టి కార్మికులు ఇబ్బందుల పాలు కావద్దని సూచించారు. కాగా కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ మద్దతు తెలిపిన నాయకులు గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వానికి నోటీసు ఇచ్చాకే సమ్మెకు వెళ్లారని, పదకొండు రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించకపోగా, తాత్కాలిక కార్మికులను పెట్టే ప్రయత్నం చేస్తున్నందు, సోమవారం నుంచి నీటి సరఫరా కూడా చేయమని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసి గజ్జెల రాజు, ఆరుట్ల మహేష్, తాళ్ల విజయ్ రెడ్డిలు, కార్మికులు సమ్మెకు మద్దతు తెలిపారు.

## బిజెపి నేతల టిఫిన్ బైటెక్


గోదావరిఖని, ప్రభాతవార్త.



మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు టిఫిన్ బైటెక్ కార్యక్రమాన్ని రామగుండం నియోజక వర్గ బిజెపి ఆధ్వర్యంలో గోదావరిఖని శారదానగర్‌లోని శివమందిర్‌లో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్, పార్లమెంట్ కన్వీనర్ పి.మల్లికార్జున్, అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ, కార్పొరేటర్ దుబాసి లలిత, నాయకులు మామిడి రాజేష్, మాతంగి రేణుక, మంచికట్ల బిక్షపతి, ఆరె దేవకర్ణ, మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ కుమార్, చంద్రశేఖర్, జనగామ రాజలింగు, పాకాల గోవర్ధన్ రెడ్డి, బల్ల దేవేందర్, కొమ్ము శ్రీనివాస్, మామిడి వీరేశం, మామిడి సంపత్, అద్దూరి రాజేష్, బాషబోయిన వాసు, మంద శ్రీనివాస్, చిరంజీవి, వడ్డేపల్లి సదానందం, గడ్డం మధు తదితరులున్నారు.

## పడకేసిన పారిశుద్ధ్యం.. పందుల స్వైర విహారం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



పారిశుద్ధ్య కార్మికులు సమ్మెకు వెళ్లడంతో పలు గ్రామాల్లో చెత్త నిల్వలు పేరుకుపోయాయి. మండల కేంద్రంలో నడిరోడ్డుపై గత 11 రోజులుగా చెత్త పేరుకుపోవడంతో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. వర్షాలు పడి సీజనల్ వ్యాధులు వ్యాపించే ఈ సమయంలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దోమలు, ఈగలతోపాటు పందులు స్వైర విహారం చేయడంతో ప్రజలు ఇబ్బంది పాలవుతున్నారని, డ్రైడేలు, ఫ్రైడేలు నిర్వహిస్తున్న గత 11 రోజులుగా ఎక్కడి చెత్త అక్కడే ఉండటంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెయిన రోడ్డుపైనే పరిస్థితి ఇలా ఉంటే వీధుల్లో, పల్లెల్లో పారిశుద్ధ్య పరిస్థితిపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అధికారులు, పాలకులు, తక్షణమే స్పందించి, పేరుకుపోయిన చెత్త నిల్వలను తొలగించే ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## నిత్యవసర సరుకులు, కూరగాయల ధరలు తగ్గించాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



నిత్యవసర సరుకులు, కూరగాయల ధరలు తగ్గించాలని కోరుతూ గోదావరిఖని చౌరస్తాలో గల గాంధీ విగ్రహానికి టిడిపి రామగుండం నియోజక వర్గ మహిళా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమానికి రాష్ట్ర మహిళా నాయకురాల్లు నరెడ్డి స్వరాజ్యం హాజరై బిఆర్ఎస్ ప్రభుత్వంలో సామాన్యుడు బ్రతకలేని పరిస్థితులు నెలకొన్నాయని, దినసరి కూలీలు కూరగాయలు కొనే పరిస్థితుల్లో లేరని, ఏ కూరగాయల ధరలు చూసిన ఆకాశాన్ని అంటుతున్నాయని, ఈ పరిస్థితికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలే కారణమని, ప్రజలందరూ దీన్ని గమనించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని, రానున్న రోజుల్లో పార్టీని మరింత ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకురాల్లు మాటేటి లక్ష్మి, ఆలూరు రాజకుమారి, చిలుముల లక్ష్మి, భారతి, మౌనిక, కోటగిరి పాపయ్య, సంగేపు రాజు, హనుమ రాజమల్లు, నగునూరి రాజయ్య, సల్ల రవీందర్, కొండి శ్రీనివాస్ తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

పెగడపల్లి – ప్రభాతవార్త :



మండలంలోని నామాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జాగిరి గంగయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా గంగయ్యను, శాలపల్లిలో బొద్దు గంగయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా గంగయ్య ఆరోగ్య పరిస్థితిని జగిత్యాల డిసిసి అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్ అడిగి తెలుసుకున్నారు. నంచర్లలో దండు దేవేంద్ర, లింగాపూర్‌లో తడగొండ పవన్ అనారోగ్య కారణాలతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, లింగాపూర్ సర్పంచ్ ఈరెల్లి శంకర్, నామాపూర్ మాజీ సర్పంచ్ గుడిపెల్లి సత్యనారాయణ రెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, రాకేష్ యాదవ్, ప్రవీణ్‌కుమార్, కొత్త మధుకర్ తదితరులు ఉన్నారు.




## అధికారుల తీరుతో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపిన ప్రజలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని పోతుగల్ పిహెచ్‌సిలో చేపట్టిన నూతన భవన నిర్మాణ పనులు నాణ్యతా లోపంతో జరుగుతున్నా మండల, జిల్లా స్థాయి అధికారులు చూసి, చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, ప్రజలు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోతుగల్ వాసి పెద్దిగారి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇంత నాణ్యత ప్రమాణాలు పాటించకుండా మండల కేంద్రానికి కూతవేటు దూరంలో పనులు జరుగుతున్న అధికారులు దృష్టి పెట్టకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ముస్తాబాద్ వాసి ఒరుగంటి తిరుపతి మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేయడంపై సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేసే వరకు అధికారులు ఏం చేస్తున్నారని, ఇక్కడ జరిగే పనులు వారికి అగుపించడం లేదా అని ప్రశ్నిస్తూ అధికారుల తీరును నిరసిస్తూ కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశామని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి పనులను పరిశీలించి, పునర్నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుర్ర రాములు, చీకోటి మహేష్ తదితరులున్నారు.

## ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి నియోజక వర్గంలోని జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవార్ల దీవెనలతో నియోజక వర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, పాడి పంటలతో సువిశాలంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మద్ది అంజయ్య గౌడ్, పంజాల లచ్చయ్య గౌడ్, అడ్డగుంట పర్శయ్య గౌడ్, పల్లె సత్తయ్య గౌడ్, బత్తిని రాజయ్య గౌడ్, కోడూరి నర్సయ్య గౌడ్, అశోక్ గౌడ్, బిజెపి నాయకులు అడ్డగుంట ధర్మరాజు గౌడ్, సంఘం వేణు, కోడూరి చంద్రమౌళి, గజ్జెల సంపత్, సంఘం రాజు, పంజాల రాజు, మర్రిపల్లి కుమార్, మీస అభిషేక్, భక్తులు పాల్గొన్నారు.

# సాధించుకున్న తెలంగాణలో కమ్యూనిటీ భవనం లేకపోవడం సిగ్గుచేటు

**లిబరేషన్ ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్**

**ఐదవ రోజుకు చేరిన దళితుల రిలే నిరహారదీక్ష**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పోరాడి సాధించుకున్న తెలంగాణ ప్రభుత్వంలో దళితులు కూర్చోని మాట్లాడుకోవడానికి కమ్యూనిటీ భవనం నిర్మించకపోవడం సిగ్గుచేటని దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్ ఆరోపించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసలగూడేంలో అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఐదు రోజులుగా కాలనీవాసులు చేస్తున్న రిలే నిరహారదీక్షలో ఆదివారం పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో కెటిఆర్‌కు దళితుల ఓట్లు కావాలి కాని, దళితులకు సంబంధించిన కమ్యూనిటీ హాల్ నిర్మించడంలో చిత్తశుద్ధి లేదని ఎద్దేవ చేశారు. మంజూరైనట్టు ప్రొసిడింగ్ జారిచేశారు కాని, ఎనిమిది నెలల క్రితం కూల్చిన కమ్యూనిటీ హాల్ భవన పనులు ప్రారంభించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. తక్షణం నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణం చేపట్టాలని మార్లు విన్నవించిన ఫలితం కనిపించకపోవడంతో కాలనీవాసులు రిలే నిరహార దీక్ష చేయవల్సిన పరిస్థితికి నెలకొందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోసల చంద్రం, నాయకులు దోసల ఉపేంద్ర, దొబ్బల శ్రీనివాస్, బాల్‌కుమార్, జక్కుల రాజు, గాదం రాజనర్సు, భిక్షపతి, భానుచందర్, రాంచంద్రం, ప్రసాద్, పాపయ్య, నిఖిల్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపేటలో ఘనంగా మహంకాళమ్మ బోనాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో మహంకాళమ్మ బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఒగ్గుడోలు విన్యాసాలు, శివసతుల పూనకాలు, డప్పువాయిధ్యాలతో మహిళలు బోనాలతో ప్రధానరహదారుల గుండా ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు సమర్పించుకున్నారు. పెద్ద ఎత్తున మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శెట్టి మహేశ్వరి, ఎంపీటీసీ రాజేందర్, ఉప సర్పంచ్ అంజనేయులు, కొత్తపల్లి సింగిల్ విండో ఉపాధ్యక్షులు గాండ్ల రాజం, విడిసి చైర్మన్ సందీప్‌రెడ్డి, నాయకులు పాతూరి రాంరెడ్డి, వెంకటస్వామిలతో పాలు తదితరులు పాల్గొన్నారు.

## కిషన్‌రావుపేటలో ఘనంగా పోచమ్మ బోనాలు

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట గ్రామంలో పోతారాజుల సంఘం (పంబాల) అధ్యక్షుడు గౌరు తిరుపతి ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ దేవత పోచమ్మకు బోనాలు ఘనంగా నిర్వహించారు.ప్రతి ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయలుదేరారు.అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు.శివసత్తుల పునకాలు,పోతరాజుల విన్యాసాలు,యువకుల కేరింతలు మధ్య బోనాలు ఊరేగింపు నిర్వహించారు.వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేల్లా చూడాలని బోనాల నైవేద్యాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో గౌరు సంతోష్,గౌరు రాజనర్సు,గౌరు సతీష్,గౌరు వెంకటేష్,గౌరు మధు,శేఖర్,గౌరు మహేష్,అంకిత్ తదితరులు పాల్గొన్నారు.

## అర్యవైశ్య సంఘ అధ్యక్షులుగా బచ్చు కృష్ణమూర్తి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులుగా బచ్చు కృష్ణమూర్తి ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘ సభ్యులంతా సమావేశమయి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉసాధ్యక్షులుగా ఉప్పల కృష్ణమూర్తి, బొందుగుల అంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా మందుల రవి, సంయుక్త కార్యదర్శిగా మందుల సిద్దిరాములు, కోశాధికారిగా అయిత శ్రీనివాస్, సలహాదారులుగా బచ్చు నాగరాజు, పసుపునూరి హన్మాండ్లు, కార్యవర్గ సభ్యులుగా మూడ శ్రీనివాస్, కోటగిరి రాజేష్, పందిరి రాము, బొందుగుల అశోక్, బొందుగుల సంపత్, మహంకాళి నర్సింహులు, బచ్చు గిరిప్రసాద్‌లు ఎన్నికయినట్లు అధ్యక్షులు కృష్ణమూర్తి తెలిపారు.

## బోనాలతో పంచాయతీ కార్మికుల నిరసన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గంభీరావుపేట మండల పంచాయతీ కార్మికులు ఆదివారం బోనాలతో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్మికుల 11 రోజుల నిరవధిక సమ్మెలో భాగంగా కార్మికులు డప్పుచప్పుళ్లతో బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. ప్రభుత్వం తక్షణం కార్మికుల సమస్యలు సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## కబడ్డిలో ప్రధమ స్థానం సాధించిన పెన్‌పహాడ్

*పెన్‌పహాడ్, జూలై 16 ప్రభాతవార్త*

నియోజకవర్గ స్థాయిలో ఆదివారం నిర్వహించిన జీజేఆర్ కప్ కబడ్డి క్రీడల్లో పెన్‌పహాడ్ మండలానికి చెందిన క్రీడాకారులు పురుషుల విభాగం పోటీల్లో ప్రధమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులను మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగంధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అనాజిపురం సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## ఆకాష్ పబ్లిక్ స్కూల్‌లో గోరింట వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని అకాష్ పబ్లిక్ స్కూల్‌లో గోరింట వేడుకలను, తెలంగాణ బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంప్ర దాయబద్ధంగా చిన్నారి విద్యార్థులు తమ బోనాలను నెత్తిన ఎత్తుకుని శోభయాత్రగా పురవీదుల గుండా వెళ్లి గ్రామ దేవతలకు బోనాలను సమర్పించారు. విద్యార్థుల వేష దారణ చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఒడ్నాల స్వప్న, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 1995-96 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు సమావేశమై వారికి విద్య బోదించిన గురువులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు గుర్రం సంజీవరెడ్డి, కట్టవేణుగోపాల్, సైదుల్‌రెడ్డి, చారీ, బద్దం సింగిరెడ్డి, అటెండర్ నర్సయ్య, తదితరులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## పేద కుటుంబానికి చేయూత

గంగాధర ప్రభాతవార్త:



మండలం నాగిరెడ్డిపూర్ గ్రామ సర్పంచ్ అయిన పంజాల లక్ష్మి కుమారుడు పంజాల అంజనేయులు గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చేయూతనిచ్చి ఆదుకున్నాడు. గ్రామంలోని కుటుంబంలో ఎవరైనా మరణించిన మృతుని కుటుంబానికి తనవంతు సహయంగా యాభై కిలోల బియ్యాన్ని నాడు అందులో బాగంగా గత వారం క్రింత ముచ్చే చంద్రయ్య కొడుకు అయిన ముచ్చే గణేష్ మరణించగా మృతుని కుటుంబానికి యాభై కిలోల బియ్యాన్ని ఇచ్చి ఆదుకున్నాడు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు పాల్గోన్నారు.

## ఘనంగా ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి జన్మదిన వేడుకలు...

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి గ్రామ ఉపసర్పంచ్, మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు పెద్దూరి తిరుపతి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బిఆం ్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాం క్షించారు. రాజకీయంగా ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్య క్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గజభీంకార్ రాజన్న, పడిగెల రాజు, బండి జగన్, రెడ్డి పర్శరాములు, క్యారం జగత్, రమేష్, అనిల్, అరవింద్, కనక రాజు, మహేశ్, రమణ, శ్రీనివాస్, అంజి, బాలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి...

**- ఎంపీపీ పడగల మానస**

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బండి జగన్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎంపీపీ పడగల మానస చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్పోరేట్ హాస్పిటల్‌లో వైద్యం చేయించుకుని దరఖాస్తు చేసుకున్న పేదలందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజన్న, స్థానిక సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, వార్డు సభ్యులు క్యారమ్ జగత్, రెడ్డి పర్శరాములు, కోడం సంధ్యారాణి, నేరెళ్ల అనిల్, ఎగుర్ల కర్ణాకర్, నులుగొండ శ్రీనివాస్, వెంకటరంగం, అరవింద్, అంకారపు మహేష్, వెంగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా పిల్లల వైద్య శిబిరానికి విశేష స్పందన

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలో సిరిసిల్ల పట్టణంలోని హిమాన్షి పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించగా వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఇందులో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నీలిమ అప్పుడే పుట్టిన పిల్లల నుండి 20 సంవత్సరాల వయస్సు గల వారికి వైద్య సేవలు అందించారు. అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు చేసి పిల్లలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో సుమారు 180 మంది పిల్లలకు వైద్యం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేంద్రబాబు, సర్పంచ్ గణప శివజ్యోతి, ఎంపిటిసి బుస్స స్వప్న లింగం, గ్రామీణ వైద్యులు నక్క రవి, బాలకిషన్, పెద్ది దేవదాస్, మురళి, హాస్పిటల్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తీసుకున్న డబ్బులు ఇవ్వాలని ప్రజాప్రతినిధి ఇంటి ముందు వృద్ధ దంపతుల నిరసన

**వేములవాడ, ప్రభాతవార్త :** అవసరం నిమిత్తం తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లించాలని వృద్ధ దంపతులు వేములవాడ పట్టణంలోని ఓ ప్రజాప్రతినిధి ఇంటిముందు ఫ్లెక్సీతో నిరసనకు దిగారు. 50 లక్షలు తీసుకుని ఎన్నిసార్లు అడిగినా ఇవ్వకపోవడంతో ఏమి చేయాలో తెలియక ఆ దంపతులు ఫ్లెక్సీతో సదరు ప్రజాప్రతినిధి ఇంటిముందు ఆందోళనకు దిగిన ఘటన వేములవాడ పట్టణంలో ఆదివారం చోటుచేసుకుంది. చందుర్తి మాజీ సెస్ డైరెక్టర్ అతని సోదరులు కలిసి రియల్ ఎస్టేట్‌లో డబ్బులు అవసరం ఉందని మీకు కూడా లాభం చేస్తామని చెప్పి వారి కరీంనగర్‌కు చెందిన బంధువులు కుంకుమల్ల చంద్రమౌళి, సరోజన దంపతుల వద్ద 2018 నుండి దాదాపు యాభై లక్షలు అప్పు తీసుకున్నారని ఆ డబ్బులు అడిగితే ఇవ్వడం లేదని ఎంత బ్రతిమిలాడినా ఏమి చేసుకుంటావో చేసుకోమని బెదిరిస్తున్నారని దంపతులు వాపోయారు. ఏమి చేయాలో తెలియక ఫ్లెక్సీతో రమేష్ ఇంటిముందు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. నమ్మి ఇస్తే మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది రోజుల్లో డబ్బులు ఇస్తామని చెప్పడంతో నిరసన విరమించారు.

## మండల యాదవ సంఘం అభివృద్ధికి ప్రతిఒక్కరూ తోడ్పాటు అందించాలి

**- మండల యాదవ సంఘం అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్**

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల యాదవ సంఘం అభివృద్ధికి మండల యాదవ సోదరులు తోడ్పాటు అందించాలని మండల అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్ అన్నారు. ఈ మేరకు పాపయ్యపల్లె గ్రామంలో యాదవ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గోగు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, గౌరవ అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవవ్, ముఖ్య సలహాదారులు ఆర్కుటి మహేష్ యాదవ్‌లను యాదవ సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంమడల యాదవ సంఘం పాలకవర్గాన్ని సన్మానించిన యాదవ సంఘం సభ్యులకు మండల యాదవ సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క రేవతి కొమురయ్య యాదవ్, గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు నక్క తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి చెన్నవేణి పర్శరాములు యాదవ్, ఉపాధ్యక్షులు గుండవేణి బాలయ్య యాదవ్, నక్క మొండయ్య యాదవ్, వేల్పుల మల్లేశం యాదవ్, సొల్ల కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చింతలఠాణా బిఆర్ఎస్ పార్టీ బూత్ కన్వీనర్‌గా బొజ్జ చంద్రమౌళి

తంగళపల్లి, ప్రభాతవార్త :




తంగళపల్లి మండలంలోని చింతల ఠాణా గ్రామంలో బిఆర్ఎస్ బూత్ కమిటీ కన్వీనర్గఆ బొజ్జ చంద్రమౌళి నియమించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యల ఆదేశాల మేరకు బిఆర్ఎస్ బూత్ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో ఒక పక్క అభివృద్ధి, మరోపక ్క సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందిందన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పార్టీని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసరి ఉమారాజు, సీనియర్ నాయకులు గుర్రం సత్తయ్య, గ్రామశాఖ అధ్యక్షులు పొన్నం సత్తయ్య, గోపాల్‌రావుపల్లె, మాజీ సర్పంచ్ నూనె కిషన్, చీర్లవంచ సర్పంచ్ జక్కుల రవీందర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు...

**- ఎమ్మెల్యేకు సన్మానం**

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం రామన్నపేట అటవీ



ప్రాంతంలో శ్రీగండి వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కొరకు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి 10 లక్షల రూపాయలు నిధులు మంజూరైనందున గ్రామ సర్పంచి దుమ్ము అంజయ్య హర్షం వ్యక్తం చేశారు. నిధుల మంజూరుకు కృషిచేసిన చెన్నమనేని రమేష్‌బాబును సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ పోతరాజు నగేష్, పీఏసీఎస్ డైరెక్టర్ గుడిసె రమేష్, నాయకులు చింతం దేవయ్య, తిప్పని అజయ్, పోతరాజు తిరుపతి ఉన్నారు.

# వేములవాడ వార్త

## అర్హులందరికీ బీసీ బంధు ఇవ్వాలి...



**చందుర్తి, ప్రభాతవార్త :** గ్రామాల్లోని అర్హులైన ప్రతి బీసీ బిడ్డకు బీసీ బంధు ఇవ్వాలని జోగాపూర్–రామారావుపల్లె ఎంపీటీసీ మ్యాకల గణేష్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్ని కలను దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లోని బీసీల వద్ద మీసేవా కేంద్రాల్లో దరఖాస్తులు తీసుకున్నారని తద్వారా ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరిందన్నారు. గ్రామంలో కొంతమందికి మాత్రమే బీసీ బంధు ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, అర్హులైన ప్రతి బిసి బిడ్డకు బీసీ బంధు కేటాయించాలన్నారు. లేనిచో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## మత్స్యకార్మిక సంఘం డైరెక్టర్‌కు సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా మత ్స్య కార్మిక సహకార సంఘం డైరెక్టర్‌గా ఎన్నికైన పిట్టల బాబును కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సత్యంగౌడ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఆదివారం పెద్దమ్మ ఆలయంలో ఘనంగా సన్మానించారు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల బాబు జిల్లా మత ్స్య కార్మిక డైరెక్టర్‌గా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారం చంద్రం, లింగాల శ్రీను, విజయ్, పొంచెట్టి తిరుపతి, ఉలిసే అంజి, ప్రసాద్, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి, రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయండి...

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామస్వామి**

**చందుర్తి, ప్రభాతవార్త :** అవినీతి, రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని ప్రజలందరూ కలిసి నిలదీయాలని చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలు ఖండించాలని మంత్రి కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం సిగ్గుచేటన్నారు. రాజకీయ ఉనికి కోసమే బిఆర్ఎస నాయకులు రైతులను వాడుకుంటున్నారన్నారు. రైతులందరూ రైతు వేదికల వద్దకు తమ బ్యాంకు పాస్‌బుక్‌లు తీసుకువెళ్లి మా లక్షలోపు రుణమాఫీ ఇంకా ఎప్పుడు చేస్తారు. ఇంకా ఎంతకాలం మిత్తి కట్టాలని బిఆర్ఎస్ నాయకులను నిలదీయాలన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు ఉచిత ఎరువులు ఇంకా ఎందుకు ఇస్తలేదని నిలదీయాలన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాల ఇన్‌పుట్ సబ్సిడీలు ఎందుకు ఎత్తివేశారో నిలదీయాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 4కిలోలు అదనంగా దోచుకున్న ధాన్యం డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో నిలదీయాలన్నారు. గిట్టుబాటు ధర కల్పించకుండా రైతుబంధు కోట్ల రూపాయలు ఎవరి జేబుల్లోకి పోతున్నాయో ప్రశ్నించాలన్నారు. ఇండ్లలకు ఇచ్చే కరెంటుకు అదనపు బిల్లులు ఎందుకు వసూలు చేస్తున్నారో ప్రశ్నించాలన్నారు. రైతులను మోసం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను నిలదీసి ఊరు పొలిమేర వరకు తరిమికొట్టాలన్నారు.

## ఆరుద్ర నక్షత్రం మాస శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం మాస శివరాత్రి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం శ్రీస్వామివారికి మహన్యాస ఏకాదశ రుద్రాభిషేకం పరివార దేవతలకు అర్చనలు చేశారు. సాయంత్రం స్వామివారి కళ్యాణ మండపంలో స్థానాచార్యులు అప్పాల భీమాశంకర ఆధ్వర్యంలో అర్చకులు వైభవంగా మహాలింగార్చన గావించారు. భక్తులు పట్టణ ప్రజలు లింగార్చనలో పాల్గొని తరించారు.

# మంథనిలో ఘనంగా గంగాదేవి బోనాలు

## - బోనమెత్తుకున్న గంగపుత్ర మహిళలు

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలో అషాడమాసం చివరి ఆదివారం గంగపు త్రుల ఆధ్వర్యంలో ఘనంగా గంగాదేవి బోనాల జాతరను నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని బోయినిపేట నుండి ప్రారంభించిన ఈ గంగాదేవి బోనాలు మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనమెత్తుకుని పట్టణంలోని ప్రధాన వీధుల గుండా వారి ఆచారం ప్రకారం వలలు చేతపట్టుకుని డప్పువాయిద్యాలతో బోనాల జాతర నిర్వహించారు. అదేవిదంగా అంబేద్కర్ చౌరస్తాలో బోనాలతో నృత్యాలు చేశారు. అన ంతరం బస్టాండ్‌మీదుగా గోదావరినది తీరానికి వెళ్లి గంగాదేవికి బోనాలు సమర్పించారు. ఈ బోనాల్లో మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్లు కాయితి సమ్మయ్య, నక్క నాగేంద్ర శంకర్, వికె రవి, ఎంపిపి కొండ శంకర్, బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, నిర్వాహణ కమిటీ సభ్యులు గంధం వెంకటస్వామి, అంకరి ప్రకాశ్, ఎరువ చంద్రమోహన్, అంబటి సతీష్, అంబటి కుమార్, బోయిని నారాయణ, మోసం నర్సయ్య, బోయిన రవి, శంకర్, అంకరి శివతో పాటు మండలంలోని గంగపుత్రులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ నంబర్‌వన్

## - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా

మంథని - ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ గా ఉందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం గడప గడపకు పాదయాత్రలో భాగంగా మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం మద్దులపల్లి గ్రామంలో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలుకావటం లేదని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి బిఆర్ఎస్ పార్టీకి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన పలువురికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే శానంపూడి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన 100 కుటుంబాలు

మేళ్ళచెరువు జూలై 16 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో ఆదివారం హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో 100 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ ప్రతినిత్యం గ్రామీణ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ అందరికీ సహాయ సహకారాలు అందించేందుకు, గ్రామాలను అభివృద్ధి చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నానని అన్నారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఉపసర ్పంచ్ బుస్సా లక్ష్మీశ్రీనివాసరావు. జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ ఇమ్రాన్, సాతులూరి సురేష్‌చౌదరి, ముడెం రామలింగారెడ్డి, వజ్రా వెంకటరెడ్డి, బోగాల బాలవెంకటరెడ్డి, బచ్చు శ్రీనివాసరెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



# పుర వీధులలో భిక్షాటన చేస్తున్న గ్రామపంచాయితీ సిబ్బంది

మేళ్ళచెరువు జూలై 16 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో ఆదివారం మండలస్థాయి గ్రామపంచాయితీ సిబ్బంది, పారిశుద్ ్య కార్మికులు 11వ రోజు నిరవధిక సమ్మె, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. తమ న్యాయమైన కోర్కెలపట్ల రాష్ట్ర ముఖ్యమం త్రి కెసిఆర్ నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న అన్ని గ్రామాల గ్రామపంచాయితీల సిబ్బంది పుర వీధులలో భిక్షాటన కా ర్యక్రమాన్ని, వివిధ రకాల నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. అన్ని గ్రామాల సిబ ్బందికి మామిడి సరస్వతి, ముడెం వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి భోజనం ఏర్పాటు చేశారు. ఈ నిరసన కార్యక్రమాలలో సంఘ అధ్యక్షుడు అన్నెపంగు వెంకటేశ్వర్లు, పసుపులేటి మల్లికార్జున్‌రావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కోడె సత్య ం,చినపంగు కోటయ్య, సాదా వెంకన్న, కేతవరపు సైదులు, చలమంచి వెంకటేశ్వర్లు, భూక్య సైదా, నాగిరెడ్డి, మోషయ్య, కాశయ్య, వీరయ్య, భూలక్ష్మి, మరియమ్మ, వనిత, రాణి, జ్యోతితోపాటు అన్ని గ్రామాలకు చెందిన గ్రామపంచాయితీ సిబ ్బంది పాల్గొన్నారు.



# కార్పోరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న డిఈఓ

తిరుమలగిరి 16 ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న శ్రీచైతన్య పాఠశాలను సీజ్ చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి ఆరు రోజులు గడుస్తున్న పాఠశాలలు సీజ్ చేయని డిఈఓ, ఎడిలను సస్పెండ్ చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశించిన శ్రీచైతన్య పాఠశాలపై డిఈఓ, ఎడిలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కార్పోరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలకు డిఈఓ కొమ్ము కాస్తున్నారని ఆయా విద్యా సంస్థల్లో జరుగుతున్న అక్రమాలను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వెలుగులోకి తీసుకవచ్చిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని కనీస మౌలిక వసతులు కల్పించడం లేదని పాఠశాలల్లోనే షూ, బెల్టు, పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడి చేస్తున్నారని అన్నారు. అర్హత లేని ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహిస్తున్నారని జిల్లా విద్యాశాఖ పర్యవేక్షణ లోపం వల్ల ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థల దందా నడుస్తుందన్నారు. ఈ సమావేశంలో పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల సుధాకర్, నసీరుద్దీన్, మహేష్, నవీన్ పాల్గొన్నారు.

మంథని వార్త

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించి వైస్ చైర్మన్

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని 2వ వార్డు పరిధిలోని ముత్యాలమ్మ వాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణపనులను మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ ఆదివారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరైయ్యాయని నిదులు మంజూరుకు సహాకరించిన జడ్పీచైర్మన్ పుట్ట మధు, మున్ ్సపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజలకుల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మూలంగా ఈ ప్రాంతంలో పారిశుద్య నిర్వాహణమరింత సులభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా మడేలయ్య ఉత్సవాలు

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలో రజకుల ఆధ్వర్యంలో ఆదివారం వారి కులదైవమైన మడేలయ్య ఉత్సవాలను సామూహికంగా నిర్వహించుకున్నారు. రజకులు తమ నివాసాల నుండి డప్ ్ప చప్పుళ్లతో సామూహికంగా డప్పుచప్పుళ్లతో బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లి మడేలయ్య, కట్టమైసమ్మ, పెద్దపోచక్క, తల్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు. ఈ కార ్యక్రమంలో రజకసంఘం నాయకులు పోతరాజు సమ్మయ్య, శ్రీనివాస్, కొల్లూరి రాజయ్య, రమేశ్, శ్రీనివాస్,పైడాకుల నాగరాజు, చంద్రగిరి శ్రీనివాస్ తదితతరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ

నేరేడుచర్లటౌన్ జూలై 16 ప్రభాతవార్త

నేరేడుచర్ల శాఖ గ్రంధాలయానికి హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి రూ.30లక్షలు మంజూరు చేయించినందున త్వరలో నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు గ్రంధాలయ అభివృద్ధి కమిటీ చెర్మన్ గుర్రం మార్కండేయ అన్నారు. ఆయన ఆదివారం స్థానిక శాఖా గ్రంధాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ గ్రంధాలయానికి సుమారు రూ.1 లక్ష సొంత నిధులతో రంగులు వేయించినట్లు, కుర్చీలు మరమ్మతులు చేయించినట్లు, ఆ వరణను మట్టిపోసి చదును చేయించినట్లు పేర్కొన్నారు. ముగ్గుల పోటీలు, రైతు దినోత్స వ కార ్యక్రమాలు, గ్రంధాలయ వారోత్స వాలు సొంత నిధులతో నిర్వహించినట్లు, పోటీ పరీక్షల పుస్తకాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అ ందుబాటులో ఉంచినట్లు, పాఠకుల కోసం విద్యుత్ మరమ్మతులు చేయించి ఫ్యాన్లు, మంచినీటి సౌకర్యం కల్పించా లని పేర్కొన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అపరిశుభ్రంగా ఉన్న విషయాన్ని గ్రంధాలయ ఇంచార్జ్ లై బ్రేరియ న్ లలితాదేవిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామన్నారు. ఈ సమావేశంలో గ్రంధాలయ కమిటీ ఉపాధ్య క్షులు నాగండ్ల వెంకటేశ్వర్‌రావు, ప్రధాన కార ్యదర్శి కొణతం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి నక్క గిరిబాబు, కార్యవర్గ స భ్యులు షేక్ బసీ, పిల్లలమర్రి నాగయ ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పల్లెపహాడ్‌లో పోచమ్మ బోనాల పండుగ

**తుర్కపల్లి ప్రభాతవార్త:** తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో సర్పంచ్ సోక్కుల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలందరూ బోనాలతో గ్రామంలో ఊరేగింపుగా గ్రామమంతా కలియతిరిగి గుడి వద్ద బోనాలను సమర్పించి తమ మొక్కులను సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో సాంప్రదాయ పండుగలను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు సంస్కృతిని, సాంప్రదాయను నిలిపే పండగలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. గ్రామస్తులు జూపల్లి గౌరీనాథ్, దండబోయిన పోచమల్లు, జాగిల్లపురం సత్యనారాయణ, గురు శ్రీశైలం,



జూపల్లి గణేష్, ప్రభాకర్, పెంటయ్య, బాల నరసింహ, మధుసూదన్, కనకయ్య, వినయ్, బాలకృష్ణ, సత్తయ్య, ఇందపాల మల్లేశం, బర్మా పెంటయ్య, గురువయ్య, ఇస్తారి, దాసరి పొట్టి గురవయ్యపాల్గొన్నారు.

# మారమ్మ తల్లినీ దర్శించుకున్న కుంభం

**భువనగిరి ప్రభాతవార్త:** అనంతారం గ్రామంలో ఆషాడ మాస మరమ్మ బోనాల సందర్భంగా డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గ్రామానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులు, గ్రామస్తులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చికుల వెంకటేశ్, మండల అధ్యక్షులు ఎల్లంలా జంగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం శివానంద్, ఆదినారాయణ, శంకర్‌బాబు, విరవెల్లి సర్పంచ్ కల్పన శ్రీనివాస్, చుక్క స్వామి, మాజీ ఎంపీపీ ఎర్ర కలమ్మ శ్రీరాములు, ఫకీర్ కొండల్‌రెడ్డి, ఉపసర్పంచ్ విఠల్ వెంకటేశ్, వార్డు సభ్యులు గణేష్, ఇందిరా, ఆరోగ్యమ్మ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర మహేష్, సల్ల పాండు, ప్రభాకర్‌రెడ్డి, చిగురుపల్లి



శ్రీనివాస్, పండుగ వినయ్, దోనగిరి వేణు నితిన్, మొగుళ్ళ అంజిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కళ్లెం కొండల్, గోపాల్, మచ్చ మల్లేష్, సల్ల శ్రీనివాస్, కందడి రాజు, కట్కూరి ప్రదీప్, పబ్బాల వెంకట్, కొండల్, నర్సింహ, బుగ్గ వెంకట్, పల్లెపాటి రాము, నర్సింహ, సురేందర్, శ్రీనివాస్, కొంగల సాయి, బైరగొని రాజు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దివ్య కళ్యాణ మహోత్సవ కార్యక్రమ కరపత్రం ఆవిష్కరణ

**రాజాపేట ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మహిమాన్విత, అత్యంత పురాతన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఈనెల 23వ తేదీ ఆదివారం దివ్య కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నేస్తం ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. శనివారం ఆలయ సమీపంలో మొదటగా ఆహ్వాన పత్రికకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేస్తం ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు వివరాలు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామివారి శ్రీదేవి భూదేవి సమేత ఆలయంలో 23వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరకు విశేష కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. అనంతరం జరిగే అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పా ల్గొనాలని కోరారు. ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములు మహంతు సత్యనారాయణ దాస్ వైష్ణవ్, మహంతు రామేశ్వర్ దాస్ వైష్ణవ్‌ల ఆధ్వర్యంలో జరగ నున్నదని తెలిపారు. కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ఆడెపు శ్రీశైలం, ఊట్కూరి అశోక్ గౌడ్, నమిల కేదారి, గౌటే లక్ష్మణ్, ఉప్పల రమేష్, ఎర్రగోకుల జశ్వంత్, శంకర్, నేస్తం, ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వైద్యఆరోగ్య శిబిరం విజయవంతం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట మండలం దాతర్ పల్లి గ్రామంలో ఆర్కె హాస్పిటల్ చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా గ్రామస ర్పంచ్ బైరగాని చిన్న పుల్లయ్య మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి వైద్య సేవలు ని ర్వహిం



చడం చాలా సంతోషంగా ఉందని అభినందించారు. అనంతరం డాక్టర్ రాజకుమార్ మాట్లాడుతూ.. తాము ఆర్కె ఆసుపత్రి ఆధ్వర్యంలో ఇప్పటివరకు జిల్లాలో 98 ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 150 మందికి పైగా గ్రామప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ చావా అశ్లేష్, ఉపసర్పంచ్ కర్ర మల్లేష్, జడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీటీసీ కర్నే ఐలయ్య, కాలనీ భాస్కర్, బత్తిని వెంకటయ్య గౌడ్, వార్డు సభ్యులు బత్తిని శ్రీనివాస్, బొల్లారం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మినీ గురుకుల ఉద్యోగుల నిరసన.

**చివ్వెంల జనవరి 16(ప్రభాతవార్త):** మినీ గురుకుల ఉద్యోగుల వేతనాలు పెంచాలని రాష్ట్ర సెక్రటరీ టి లక్ష్మి అన్నారు. ఆదివారం మండల కేంద్రాల్లోని మినీ గురుకుల (బాలికల) ఉద్యోగులు పాఠశాల ముందు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ.. 24 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నామని, రెండు సంవత్సరాలుగా పి.ఆర్.సి అమలు కోసం ప్రభుత్వం చుట్టూ తిరిగిన, అమలు కాలేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా పిలుపులో భాగంగా ఈ నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.

## బిఆర్ఎస్‌లోకి చేరికలు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మోటకొండూర్ గ్రామం నుంచి యూత్ కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి, 100 మంది కాదురీ ఎలంధర్, బిట్ల ప్రశాంత్ మాదిగ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి



గొంగిడి నిలయంలో పార్టీ కండువా కప్పి డిసిసిబి చైర్మన్ మహేందర్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆనాడు చంద్రబాబు వ్యవసాయం దండుగ అంటే ఈనాడు చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి 3 గంటల కరెంటు చాలు అంటున్నాడని, బాబుకు బుద్ధి చెప్పి తెలంగాణ రైతాంగం, రేవంత్‌కు, కాంగ్రెస్‌కు సరైన బుద్ధి చెబుతురాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.శ్రీకాంత్‌రెడ్డి, చైర్మన్ మదర్ డైరీ జడ్పీటీసీ వల్ల వెంకట్‌రెడ్డి, బొట్ల యాదగిరి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాల్గా గౌరయ్య, బీసీ సెల్ అధ్యక్షులు ఏతరీ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో సఫాయి కార్మికుల బిక్షాటన

**రాజాపేట ప్రభాతవార్త:** తమ కోరికల సాధన కోసం గ్రామపంచాయతీ సఫాయి కార్మికులు చేస్తున్న రిలే దీక్ష నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రాజాపేటలో భిక్షాటన చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్మికులు ప్రధానవీధుల గుండా నినాదాలు చేస్తూ భిక్షాటన నిర్వహించారు. ఈ సందర్భంగా సఫాయి కార్మిక నాయకుడు మల్లి యాకయ్య మాట్లాడుతూ.. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని చర్చలకు పిలవాలని కోరారు. వీరికి బీజేపీ పార్టీ మద్దతు తెలిపింది.

# ధర్మపురి వార్త

## మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:** మండలంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయిన చెక్కులను పారుపల్లి గ్రామంలో దొంతబోయిన వెంకటేష్ రూ.49వేలు, రూ.60వేలు రెండు చెక్కులు, సారగండ్ల గూడెం గ్రామానికి చెందిన సారగండ్ల ఆంజనేయులు రూ.20వేలు చెక్కులను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా డైరెక్టర్ కోరే బిక్షపతి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్, సర్పంచ్‌లో ఫోరం మండల అధ్యక్షులు పారుపల్లి సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, కల్వల రాములమ్మ అంజయ్య, గ్రామశాఖ అధ్యక్షులు లగ్గాని రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ గ్రామంలో బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:** తుర్కపల్లి మండలం వెంకటాపురం మాజీ వార్డు మెంబర్ గుంటి రాములు మన్నె రాజు బీజేపీ పార్టీకి రాజీనామా చేసి, బిఆర్ఎస్ పార్టీలో యాదగిరిగుట్టలోని గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామసర్పంచ్ కల్లూరు ప్రభాకర్‌రెడ్డి, నారా నర్సింహులు, కొడపాక పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఆత్మకూరులో మెగా రక్తదాన శిబిరం

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:** సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆత్మకూరు మండల శాఖ చైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు తెలిపారు. ఈ శిబిర ప్రారంభకులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ప్రమీలా సత్పతి, జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మి నర్సింహారెడ్డి హాజరవుతున్నట్లు వారు తెలిపారు. స్థానిక నేతాజీ యువజన మండలి, శివాజీ యూత్ క్లబ్ వారు, వివిధ గ్రామాల యువకులు, సర్పంచ్‌లు సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరూ దిగ్విజయ పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, క్యాంపు చైర్మన్ మహ్మద్ అజీం, యువజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గీతకార్మిక కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీసు చందర్ గౌడ్



**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బత్తిని మల్లేష్ గౌడ్ కొన్ని రోజులుగా అనారోగ్యం(బ్రెయిన్ ట్యూమర్)తో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, బత్తిని మల్లేషన గౌడ్ కుటుంబ స్థితిగతులను తెలుసుకొని రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన గౌడ కులంలో ఎవరికైనా ఇబ్బందులు ఉంటే ఎల్లవేళలా గౌడ సంఘం తరపున సహాయం చేయడానికి ముందుంటామన్నారు. అదేవిధంగా మల్లేష్ గౌడ్ కుటుంబానికి రాష్ట్రస్థాయిలో ఉన్నటువంటి మన కులస్తులు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్, పంజాల వెంకటేష్ గైడ్, పంజాల కృష్ణమూర్తి గౌడ్, మాద సత్తయ్య గౌడ్, గద్దం వెంకన్న గౌడ్, పోతగాని మల్లేష్ గౌడ్, బొడిగె వెంకటేష్ గౌడ్, బూడిద స్వామి గౌడ్, నాతి స్వామి గౌడ్, బూడిద వెంకటేష్ గౌడ్, శిగ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# తమ సర్వీస్ క్రమబద్ధీకరించాలి

**- మంత్రి కేటీఆర్‌కు రెండవ ఎఎన్ఎంల సంఘం నేతల వినతి**
**- సానుకూలంగా స్పందించిన మంత్రి కేటీఆర్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గత 16 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలందిస్తున్నామని వెంటనే మా సర్వీసులను క్రమబద్ధీకరించాలని రెండవ ఎఎన్ఎంల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు,గాండ్ల మధురిమ,పడాల మమతలు రాష్ట్ర పురపాలక ఐటీ శాఖల మంత్రి కెటి రామారావును కోరారు.ఆదివారం మంత్రి కెటిఆర్ జగిత్యాలకు వచ్చిన సందర్భంగా సంఘం జిల్లా నేతలతో పాటు పలువురు ఎఎన్ఎంలు కలిసి రెగ్యులరైజ్ చేయడంతో పాటు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మధురిమ,మమతలు మాట్లాడుతూ మాకు తీవ్రమైన పనిఒత్తిడి ఉందని,మాతా శిశు సంరక్షణ సేవలు,గర్భిణీ స్త్రీల నమోదు,ప్రసవం వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వైద్య పరీక్షలు చేయించడం బారంగా ఉందని మంత్రి ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు. పిల్లలకు టీకాల కార్యక్రమం,గృహ సందర్శన సేవలు, సంక్రమిత, అసంక్రమిత వ్యాదుల,సీజనల్ వాధ్యుల చికిత్స లకు అన్ని తామే చేస్తున్నా మమ్మల్ని ప్రభుత్వం గుర్తించడం లేదని వాపోయారు.కరోనా సమయంలో ముందుండి కష్టపడి కరోనా సమయంలో ముందుండి కష్టపడి సేవలందించామని,మా సేవలకు గుర్తింపు ఇవ్వాలని మధురిమ,మమతలు కోరారు.చాలా మంది 2వ ఎఎన్ఎంలు పదవి విరమణకు దగ్గరగా ఉన్నారని,వారిని అందుబాటులో ఉన్న ఖాళీలలో సీనియారిటీ,ఆర్ఓఆర్ ఆధారంగా ఎలాంటి వ్రాత పరీక్ష లేకుండా భర్తీ చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.మా సమస్యలను ఓపికగా విన్న మంత్రి కెటిఆర్ ఈ విషయాలను సంబంధిత వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లారని అడిగారని, దాంతో హరీష్‌రావుకు తెలిపామని చెప్పగా మీ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి కెటిఆర్ తెలిపారని మధురిమ,మమతలు తెలిపారు.ఇంకావీరి వెంట ఎఎన్ఎంలు శోభా,మేరి,జయప్రద,శైలజ,పద్మ,జయసుధ,సుప్రియ,శిరీష,అమృత,నీరజ, వసంత,ఎలిజబేత్,సంధ్య,సునీత,తదితరులున్నారు.

## డిఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలుకు మంత్రి కేటీఆర్‌కు పిఆర్టీయుటిఎస్ వినతి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పర్యటనకు విచ్చేసిన మంత్రి కెటిఆర్‌కు 01/09/2004కు ముందు నోటిఫికేషన్ వచ్చి నియామక ప్రక్రియ మొదలైన ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం పాత పెన్షన్ ఇప్పించగలరని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి పిఆర్టీయుటిఎస్ టిఎస్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పింగళి శ్రీపాల్‌రెడ్డి,బీరెల్లి కమలాకర్ రావు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనంద్‌రావు సంఘ భాధ్యులు చిట్నేని విజయ్‌కుమార్ సంగ శ్రీధర్, విజయ్‌రావు, దేవేంధర్,వేణు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీ యాత్ర

**- పాల్గొన్న ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**
**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన**
**- భావి భాతర ప్రధాన మంత్రిగా రాహుల్ గాంధీని బలపరచాలి**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఆదివారం నాడు యాత్ర నిర్వహించారు. గోదావరిఖనిలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ అనే నినాదంతో ఈ యాత్ర జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని, రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరచాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోరారు. ఆర్జీ 1 ఏరియా వైస్ ప్రెసిడెంట్ కచ్చకాయల సదానందం ఆధ్వర్యంలో రామగుండం నియోజక వర్గం గోదావరిఖనిలో గడప గడపకు రెండవ విడతయాత్రను జనక్ భవన్ నుంచి ప్రారంభించారు. ప్రధాన చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, వ్యాపారులను, ప్రజలను కలుస్తూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిచి, రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరచాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, ధర్మపురి, దాసు, లక్ష్మిపతి గౌడ్, గంగాధర్, జగన్, అల్లావుద్దీన్, నీరటి సాగర్, టైసన్ శ్రీను, గుండేటి శ్రీనివాస్, స్వప్నతోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న కొప్పుల దంపతులు



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** విజయవాడ కనకదుర్గ అమ్మవారిని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీసమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది.వేదపండితులు పూర్ణకుంభంతో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కి స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు కనుకదుర్గ ఫోటోను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని,ఆ అమ్మవారి దీవెనలు మనందరిపై ఉండాలని మనస్పూర్తిగా కోరుకున్నారు.

# వృత్తి పట్ల అంకిత భావమే పోలీసు అధికారుల లక్ష్యంగా ఉండాలి

మొదటి పేజి తరువాయి...



రామగుండం పోలీస్ కమీషనరేట్ నుంచి ఇతర కమీషనరేట్‌లకు, జిల్లాలకు బదిలీ అయిన జైపూర్ ఎసిపి గోపతి నరేందర్, గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, స్పెషల్ బ్రాంచి ఎసిపి మోహన్, అర్మడ్ రిజర్వు ఇన్‌స్పెక్టర్ మధూకర్, శ్రీధర్, అంజన్న, అనిల్, రాజేష్‌లకు రామగుండం పోలీస్ అధికారుల తరుపున ఘనంగా ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం గోదావరిఖనిలోని ఇల్లందు క్లబ్‌లో ఆదడివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిపి రెమా రాజేశ్వరీ హాజరై అధికారులతో కలిసి బదిలీపై వెళ్తున్న పోలీసు అధికారులకు జ్ఞాపికలను అందజేసి, శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా సిపి రెమా రాజేశ్వరీ మాట్లాడుతూ వృత్తి పట్ల బాధ్యత అంకిత భావం ఉన్నతాధికారుల పట్ల విధేయత కలిగి ఉన్నటువంటి ఉద్యోగులు ఏ ప్రదేశంలో విధులునిర్వహించిన సంతృప్తికరమైన జీవితం గడుపుతారని పేర్కొన్నారు. ప్రజలతో సత్సంబంధాలు పెట్టుకొని, ఎప్పటికప్పుడు పరిస్థితులను అవగాహన చేసుకుంటూ, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం ద్వారానే ప్రజల హృదయాల్లో అమూల్యమైన స్థానం పొందవచ్చని అన్నారు. విధులను అంకిత భావంతో నిర్వహిస్తూ, ఎక్కడి సమస్యలు అక్కడే చాకచక్యంగా పరిష్కరించే అధికారులు ఉన్నప్పుడే ఉన్నతాధికారులకు ఊరట కలుగుతుందని, తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వ సాధారణమని, తాము ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి, పోలీసు శాఖకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. కాలానుగుణంగా ఎన్నో మార్పులు సమాజంలో వస్తున్నాయని, సమయాన్ని, సందర్భాన్ని బట్టి విధులు నిర్వర్తించాలని, విధినిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్, పెద్దపల్లి ఎసిపి మహేష్, మంచిర్యాల ఎసిపి తిరుపతి రెడ్డి, బెల్లంపల్లి ఎసిపి సదయ్య, స్పెషల్ బ్రాంచి ఎసిపి మోహన్, సిసిఎస్ ఎసిపిలు వెంకటేశ్వర్లు, ఉపేందర్, సిహెచ్.వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎసిపి బాలరాజు, ఎఆర్ ఎసిపిలు సుందర్ రావు, మల్లికార్జున్, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే చెన్నమనేని



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అద్దాల మండపంలో ఆలయ పర్యవేక్షకులు అల్లి శంకర్ ఎమ్మెల్యేకు కండువాతో సత్కరించి లడ్డూ ప్రసాదం అందజేశారు.

## కాంగ్రెస్ పాలనలో కర్ణాటక ప్రజలు అరిగోసలు

**- తెలంగాణలో అధికారం బిజెపిదే - టిఫిన్ బైఠక్‌లో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలనలో కర్ణాటక ప్రజలు అరిగోసలు పడుతున్నారని బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణ రెడ్డి అన్నారు. నియోజక వర్గంలోని ముఖ్య కార్యకర్తలతో కలిసి నందనా గార్డెన్‌లో ఆదివారం టిఫిన్ బైఠక్ నిర్వహించారు. ఈ సందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు జరిగినా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక తమ పార్టీకి కలిసి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విఆర్ఎస్ తప్పదన్నారు. మరోవైపు ఒక కర్ణాటక రాష్ట్రంలో గెలిచినంత మాత్రాన తామే అధికారంలోకి వస్తామని కలలు గంటున్న కాంగ్రెస్ పార్టీ నేతలకు చేధు ఫలితాలు మిగులుతాయని అన్నారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉనికి కొల్పోయిందని, ప్రజల మద్దతు లేదని స్పష్టం చేశారు. రెండు పార్టీలకు ప్రజలు కర్రు కాల్చివాత పెడుతారని ఎద్దేవ చేశారు. 1999లో మాదిరిగా పెద్దపల్లి నియోజక వర్గంలో విజయ బావుటా ఎగురవేస్తామని ధీమా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ బిజెపి అధ్యక్షుడు మీస అర్జున్ రావు, రాష్ట్ర నాయకులు కర్రె సంజీవ్ రెడ్డి, కన్నం అంజయ్య, పిన్నింటి రాజు, మండల అధ్యక్షులు పర్శ సమ్మయ్య, నాయకులు కాసర్ల జనార్ధన్ రెడ్డి, కొంతం శ్రీనివాస్ రెడ్డి, పెండ్యాల కరుణాకర్, శిలివేరు ఓదెలు, పల్లె సదానందం, జంగ చక్రధర్ రెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాస రావు, చాతరాజు రమేష్, ఎండి.ఫహీం, చౌదరీ మహేందర్, కొమ్ము తిరుపతి, యెల్లంకి రాజు, కామిని రాజేంద్ర ప్రసాద్ తదితరులున్నారు.

## ఘనంగా మహంకాళి బోనాలు

**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ గ్రామంలో మహంకాళి బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆషాడమాసం సందర్భంగా మహంకాళి అమ్మకు గ్రామస్తులు ఇంటింటా బోనాలు చేపట్టి, డప్పుచప్పుళ్లతో ర్యాలీగా దేవాలయం చేరుకొని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

